29.7.63

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 199 * హైద్రాబాదు 29—7—1963 సోమవారం * 4 పేజీలు 7 నయాపైసలు

యూగోస్లావియాలో మళ్ళీ భూకంపం

బెల్‌గ్రేడ్, జులై 28

మళ్ళీ యుగోస్లావియాలో యీ వేళ స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నము 1-45 లకు తీవ్రమైన భూకంపం సంభవించింది. వివరాలు తెలియరాలేదుగాని శుక్రవారము నాడు సంభవించిన భూకంపం అనంతరం ఇంత తీవ్రముగా భూమి కంపించి ఉండలేదని బెల్‌గ్రేడ్ రేడియో ప్రసారము వల్ల తెలుస్తున్నది.

ఆ హు స న్ రె యి న్ కో ట్లు

(ఆకర్షకమైన రంగులు, డిజైన్లలో)

వర్షాకాలంలో మీకు వర్షాల నుండి పూర్తి రక్షణను ఇవ్వగలవు.

తాజా సరుకు:—

పా టి ల్ డ్రె సె స్

సుల్తాన్‌బజార్, హైద్రాబాద్ .... (ఫోన్: 41852)

చైనా సేనల సమీకరణ ఆందోళనకరంగానే ఉన్నది

బొంబాయి వద్ద సముద్రంలో విమానం కూలి 60మంది మృతి

బొంబాయి, జులై 28

శాంతాక్రజ్ విమానాశ్రయంలో దిగాల్సిఉన్న యునైటెడ్ అరబ్ జెట్ విమానం ఒకటి నేటిఉదయం పదిమైళ్ళదూరాన తుఫాను వాతావరణంలో సముద్రమందు కూలిపోయినందున అందులోఉన్న 60 మంది మరణించారు.

నేడు కూలి పోయిన విమానము కామెట్ జెట్-సి విమానం. మలయా నుండి 28 మంది బాయ్ స్కౌట్లతో సహా 52 మంది ప్రయాణికులు, 8 మంది వైమానికులూ విమానములో ఉన్నారు. యునైటెడ్ అరబ్ఎయిర్ లైన్స్ ఆర్థిక సలహాదారు కూడా ఈ విమానంలో మరణించారు.

ఈ విమానం కోసం వెతుకులాట ప్రారంభించబడగా ఈ ఉదయం 10 న్నరకు ఒక భారత నౌక సముద్రంలో కూలి తేలుతున్న విమానాన్ని కనుగొన్నది. అప్పటి సముద్రం ఉవ్వెత్తు తుఫాను పరిస్థితిచూస్తే ఎవరూ బ్రతికి ఉండరనే ఒక నౌకాధికారి చెప్పాడు. కూలిపోయిన ఈ విమానంలో ఇద్దరు బొంబాయిలో దిగవలసినవారున్నారు ఈ విమానం శాంతాక్రజ్ చేరితే అందులో ఎక్కవలసినవారు 19 మంది ఉన్నారు. టోక్యో నుండి కెయిరోకు వెళ్లుతున్న ఈ విమానం 7 వేల అడుగుల ఎత్తున యెగురుతుండగా కూలి పోయింది.

ఈ విమానం నుండి సంకేతాలు అందడం ఆగిపోగానే పూనా నుండి, కలకత్తానుండి, బొంబాయినుండి విమానాలు, నౌకలు వెతుకడానికి పంపబడినాయి. 7 గంటల నేపు విమానము కోసం వెతికారు.

క్రిందటేడు కూడా జులై 7 వ తేదిన 94 గురు ప్రయాణీకులు నీలగిరి కొండ మీద అలిటాలియా జెట్ విమానం కూలిపడిన ప్రమాదములో మరణించిన విషయం పాఠకులకు గుర్తు ఉండే ఉంటుంది.

నెహ్రూ రాజనీతికి కృశ్చేవ్ ప్రశంసలు

మాస్కో, జులై 28

సోవియట్ ప్రధాని కృశ్చేవ్, భారత ప్రధాని శ్రీ నెహ్రూ అనుసరిస్తున్న విధానాలను నిన్న ప్రస్తుతించారు. శ్రీమతి ఇందిరాగాంధి నిన్న సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌ను కలుసుకొని ఆయనతో గంటన్నరకుపైగా సంభాషణలుజరిపి నెహ్రూ సందేశాన్ని అందజేశారు. ఈ సందర్భములో శ్రీ కృశ్చేవ్, శ్రీ నెహ్రూ అనుసరిస్తున్న విధానాలను ప్రశంసించారు. సోవియట్ సాంస్కృతిక వ్యవహారాల మంత్రిణి మిసెస్ ఎక్తెరినావూర్‌త్సెవా, భారత రాయబారి శ్రీ టి. ఎల్. కౌల్ కూడా ఈ సంభాషణలకు హాజరైనారు. శ్రీ కౌల్ కృశ్చేవ్‌ను భారత దేశాన్ని సందర్శించ వలసిందని ఆహ్వానించగా తానిప్పుడు రాలేనని, నెహ్రూ మాస్కోకురాగలిగితే సంతోషిస్తామన్నారాయన. మరో సారి తన కుమారులతో కలిసి మాస్కోకు రావలసిందని కృశ్చేవ్ ఇందిరాగాంధికి చెబుతూ ఇంకా కొన్ని రోజులు రష్యాలోవుండుమని సలహాయిచ్చారు. స్వదేశంలోవున్న పని వత్తిడి మూలముగా యిప్పుడు సాధ్యం కాదని శ్రీమతి ఇందిరాగాంధి కృశ్చేవ్‌కు తెలియ జేశారు.

క్షామనివారణకు సహాయక పథకాలు

15వ తేదీలోగా నిర్ణయాలు గైకొననున్నట్లు శ్రీమన్నారాయణ్ వెల్లడి

బికనీరు, జులై 28

వచ్చేనెల 15వ తేదీలోగా క్షామ నివారణ సహాయకా పథకాల విషయములో ప్రణాళికా సంఘము నిర్ణయాలు తీసుకొంటుందని ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ నిన్న ఇక్కడ జరిగిన అఖిల భారత కిసాన్ గోసేవాసమితి మహాసభలో వెల్లడించారు.

సింగరేణి బొగ్గు అధిక ఉత్పత్తివ్యయం

తగ్గించే సూచనలు చేయడానికి ఉన్న తాధికార సంఘం:అంచనాల కమిటీ సూచన

హైద్రాబాద్, జులై 28

కొత్తగూడెం బొగ్గుగనులలో ఉత్పత్తివ్యయం చాలా అధికముగా ఉంటున్నందుకు కారణాలను విచారించి దేశంలోని ఇతర బొగ్గుగనుల ఉత్పత్తి వ్యయము స్థాయికి ఇక్కడి వ్యయాన్ని తగ్గించే సూచనలు చేసేందుకు ఒక విదేశీ నిపుణునిగాని లేదా ఉన్నతాధికార సంఘాన్ని గాని నియమించాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభ అంచనాల సంఘం నివేదిక నేడు సిఫారుసు చేసింది.

అంచనాల సంఘం నివేదిక నేడు అసెంబ్లీలో ప్రతిపాదించబడింది.

కొత్తగూడెం-సింగరేణి కాలరీలు 1956 లో ప్రారంభించ బడినాయి; 1962 లో ఇందుకు 31.20 లక్షల టన్నుల బొగ్గు తీశారు. 1961 లో ఈకాలరీలకు మొత్తంమీద 132 లక్షలు లాభం వచ్చింది.

సింగరేణి కాలరీల డైరెక్టర్ల బోర్డువారు 300 రూపాయల పైబడి జీతంఉన్న అధికారులకుబోనస్ చెల్లించే సమస్య, మున్నూరు అధికారులయ్యే వారికి బోనస్ చెల్లించకుండా ఉండే అంశం పరిశీలించాలని కూడా అంచనాల సంఘం సూచించింది. ఇతర కాలరీలలో బోనస్‌లు ఇస్తున్నారా, ఒక వేళ ముందు వచ్చే అధికారులకు బోనసు ఆపితే ఇక్కడి అధికారులు ఇతర కాలరీలకు వెళ్ళిపోయే అవకాశాలు ఉన్నాయా అను విషయాలు కూడా డైరెక్టర్ల బోర్డు ఆలోచించాలని అంచనాల సంఘం కోరింది.

సింగరేణి కాలరీల నుండి ఉత్పత్తిని క్రమబద్ధంగా నిర్వహించడానికి, నాలుగవ పరిణామికలో అభివృద్ధి పథకము చేపట్టడానికి, దక్షిణాది రాష్ట్రాల బొగ్గు అవసరాలను అంచనా వేసుకొని తెలుసుకోవాలని కూడా కోరారు. బొగ్గుగనుల సంక్షేమ సంస్థ వద్ద ఉన్న 25 లక్షలు ధనం తీసుకొని కార్మికులకు గృహవసతిని కల్పించాల్సిందిగా కూడా అంచనాల సంఘం కోరింది.

బొగ్గుగనుల అభివృద్ధి వ్యవహారాలతో ప్రమేయం కలిగించరని వ్యక్తులకు, సంస్థలకు, వార్తాపత్రికలకు విరాళాలివ్వడం పనికిరాదని కూడా అంచనాల సంఘం సూచించింది. రాజకీయపక్షాలకు విరాళాలివ్వడం ఈవరకే నిషేధించ బడింది.

రాజ్యాంగ సవరణల ధ్రువీకరణ

పార్లమెంటులో ఆమోదింపబడిన 15,16 వ రాజ్యాంగ సవరణలను నేడు రాష్ట్రశాసన సభ ధ్రువీకరించింది. న్యాయమూర్తుల రిటైరింగు వయస్సును గురించిన 15వ రాజ్యాంగ సవరణకు 86-87 ఓట్లు వచ్చి ధ్రువీకరణ జరిగింది. 16వ సవరణ ఏకగ్రీవంగా ఆమోదించ బడింది-ఈ సవరణశాసన సభలకు పార్లమెంటుకు అభ్యర్థులు సభ్యులు తీసుకొనే ప్రమాణానికి సంబంధించినది.

రాష్ట్రశాసన సభ నేడు ప్రత్యేకించి సమావేశమైంది. తిరిగి శాసన సభసమావేశం రేపు ఉదయం 9-30 కు ప్రారంభమౌతుంది. నిన్నడిక్షెన్ నుండి విడుదలైన అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య, ఉపనాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి నేటి సమావేశానికి హాజరయారు.

కేంద్రరక్షణమంత్రి శ్రీచ్యవన్ ప్రకటన

దేశ ప్రజలు ఐక్యంగా క్రమ శిక్షణతో ఒక్కవ్యక్తిగా నిలవాలని ఉద్బోధ

బెంగుళూరు, జులై 28

ఉత్తర సరిహద్దులలో శత్రు దేశం చైనా భారీ యెత్తున తన ఆయుధ సామగ్రిని, సేనలను సమాయత్తం చేసిందంటే ఏ క్షణంలో ఏమి సంభవించినా సంభవించవచ్చు కనుక ప్రస్తుత పరిస్థితి కొంత ఆందోళనకరంగా, భయాత్మకంగానే ఉన్నట్లు భారత రక్షణమంత్రి శ్రీ వై.బి. చ్యవన్ నేడిక్కడ బహిరంగ సభలో అన్నారు ఈ రాత్రే ఆయన ఢిల్లీ వెళ్ళిపోయారు. వారం దినాలుగా హైదాబాదులో ఉంటున్న ప్రధాని శ్రీ నెహ్రూ కూడా రేపు ఉదయం ఢిల్లీ వెళ్తున్నారు.

చైనా తన దళాల్ని సరిహద్దులలో కేంద్రీకరించిన యీ సమయంలో మన పొరుగుదేశం పాకిస్తాన్ ఏ వైఖరి అవలంబిస్తుందో తెలియదనీ పాకిస్తాన్ సరిహద్దులలో పరిస్థితులెలామారుతాయో కూడా ఊహించ జాలమనీ ఏమైనా అపనమ్మకాల మీద అవిశ్వాసాల మీద మన విధానం ఆధారపడబోదనీ రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ బహిరంగసభలో చెప్పారు.

పాకిస్తాన్‌తో జరిపిన సంప్రదింపులు విఫలమైనాయి. కొలంబో ప్రతిపాదన లాధారంగా చైనాతో సంప్రదింపులకు మనం సిద్ధంగా ఉన్నప్పటికీ చైనా వాటిని నిరాకరించి ఇప్పుడు మళ్ళీ దండయాత్రి సన్నాహాలు చేస్తున్నది. ఎవరేమి బెదిరింపులు కావించినా గౌరవ ప్రపత్తులకు తిలోదకాలిచ్చి భారత దేశం సంప్రదింపులకు పూనుకోదని శ్రీ చ్యవన్ అన్నారు.

ఈ పరిస్థితుల్లో ప్రజలు భయోత్పాతం చెందనవసరంలేదనీ, ప్రశాంతముగా క్రమశిక్షణను ఐక్యతను పాటించాలనీ శ్రీ చ్యవన్ కోరారు. యావత్తుజాతి ఒక్కవ్యక్తిగా నిలిస్తే తప్ప సైన్యమూ ఆయుధాలూ యుద్ధంలో విజయాన్ని సాధించజాలవన్నారు. అసాధారణ పరిస్థితి కొనసాగినంతకాలం గురించి విమర్శించేవారు పూర్తిగా పూర్వాపరాల్ని సమీక్షించుకోవలసిందిగఆయనకోరారు

కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రికూడా నేడు అజ్మీరులో హోంగార్డు విన్యాసంలో ప్రసంగిస్తూ 60 కోట్ల జనాభాగల చైనా బలహీనమైనది కాదనీ అది బహుకాలముగా శక్తినికూడ దీసుకున్నదని చైనాతో వివాదం ఇప్పట్లో తీరేది కాదు కాబట్టి దేశం యావత్తూ ఐక్యతతో వ్యవహరించాలనీ ఉద్బోధించారు.

సిరియా అధ్యక్షుని రాజీనామా

బీరుట్, జులై 28

పదిరినాలక్రితం సిరియాలో నాసర్ అనుకూల విప్లవం సంభవించి విఫలమైనప్పిమ్మట తొలి ప్రధాన పరిణామంగా గతరాత్రి సిరియా అధ్యక్షుడుగాఉన్న జనరల్ అటాస్సీ రాజీనామా ఇచ్చాడు. జులై 18 విప్లవాన్ని అణచడంలో ప్రధానపాత్ర వహించిన జనరల్ అమీన్‌హాఫీజ్

(చివరి పేజీ చూడుడు.)

ఢిల్లీకి అస్సాం ముఖ్యమంత్రి ప్రయాణం

సరిహద్దులలో చైనా, పాకిస్తాన్ల సంయుక్త యుద్ధ ప్రయత్నాలపట్ల ఆందోళన

గౌహతి, జులై 28

ఉత్తర సరిహద్దులో చైనా సేనల భారీ కేంద్రీకరణ, చైనా-పాకిస్తాన్ల సంయుక్త యుద్ధ ప్రయత్నాల పరిస్థితి, మార్పు పాకిస్తాన్ సరిహద్దులో పాకిస్తాన్ యుద్ధ సన్నాహాలు తీవ్ర ఆందోళనకు కారణ మౌతున్నాయని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా నేడన్నారు. ఆయన ఈ సాయంత్రం ఢిల్లీకి వెళ్ళారు.

చైనా, పాకిస్తానులతోగల విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకోడానికి భారత ప్రభుత్వం ఎంత కృషి చేసినా ఆ దేశాలు ఉద్రిక్తతను పెంచడానికే కృతనిశ్చయ మౌతున్నందుకు శ్రీ చాలిహా విచారం వ్యక్తపరిచారు. మళ్ళీ చైనా దండయాత్రి మొదలు పెడితే తొలి సరిహద్దు రాష్ట్రముగా అస్సాం రాష్ట్రము దెబ్బను తట్టుకోవాల్సి ఉంటుందనీ కాగా ఏమాత్రము కనుమూయరాదనీ ఒకవంక వరదలు తుఫాన్లవల్ల మరోవంక శత్రుదురాక్రమణ ప్రమాదం వల్ల ప్రభుత్వముపై ఎంతభారం పడిందో ప్రజలు గమనించి తదనుసారం సన్నద్ధులు కావాలనీ శ్రీ చాలిహా అన్నారు.

శ్రీ చాలిహా రాష్ట్రం పరిస్థితుల్ని కేంద్రనాయకులతో చర్చించడానికే ఢిల్లీవెళ్ళినట్లు తెలుస్తున్నది.

పాకిస్తాన్ ప్రభుత్వంకూడా అస్సాం సరిహద్దులలో ఉన్న కరాచార్ సమీపాన ఖాసీ - జైంతియా కొండ ప్రదేశాల్లో కందకాలు తవ్వి యుద్ధ నిర్మాణాలు కొనసాగిస్తున్నట్లు కూడా శ్రీ చాలిహా ఢిల్లీకి బైలుదేరేముందు వెల్లడించారు.

చక్కెరపై రేషనింగ్ విధించే ప్రసక్తి

ఇప్పట్లోలేదని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

హైద్రాబాదు, జులై 28

ఈ నెల 27 వ తేదీనాటికి నిజాం సుగర్ ఫ్యాక్టరీకి చెందిన గిడ్డంగులలో 2,93,882 బస్తాల చక్కెర స్టాకుఉన్నదని ఈ గిడ్డంగులు బోధన్, హైదాబాదు, సికింద్రాబాదులలో వున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రశ్నకు జవాబుచెప్పారు. కేంద్రప్రభుత్వం చేసిన చక్కెర కేటాయింపుల ప్రకారం సరుకు సరఫరా చేసినతర్వాత మిగిలిన చక్కెరనిల్వయిదేనని ఆయన వివరించారు.

చక్కెర పంపిణీ, అమ్మకాలపై కేంద్రప్రభుత్వం విధించిన ఆంక్షల దృష్ట్యా ఇప్పుడు చక్కెరనిల్వలు పేరుకొని వుండటం జరిగిందన్నారు.

ఇప్పట్లో చక్కెరపై రేషనింగ్ విధించే ప్రతిపాదన ఏమీలేదని చక్కెర సరఫరా పరిస్థితి మెరుగుపడుతున్నదని రేషనింగ్ అంటూ విధించవలసివస్తే కేంద్ర ప్రభుత్వస్థాయిలో జరిగే వ్యవహారమని, ముఖ్యమంత్రి ఈ సందర్భములో సభ్యులనుంచివచ్చిన అనుబంధ ప్రశ్నలకు జవాబు చెప్పారు.

జిల్లాలలో పర్యటనజరిపిన సమయములో ఆయా జిల్లాల కలెక్టర్లు చక్కెర సరఫరా పరిస్థితి మెరుగుపడినట్లు తమకు చెప్పారని ఆవసరమైతే రాష్ట్రమునకు చక్కెరకోటానుఎక్కువ చేయగలదని ఆశిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

ఉస్మానియా ఎల్ ఎల్. బి. (ఫైనల్) పరీక్షా ఫలితాలు

హైద్రాబాద్, జులై 28

1963 ఏప్రిల్ నెలలో జరిగిన ఎల్. ఎల్. బి. (ఫయినల్), ఎల్. ఎల్. ఎమ్. [ఫయినల్] పరీక్షా ఫలితాలు:-

ఎల్. ఎల్. ఎమ్. (ఫైనలు)

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు సెకండ్ డివిజన్‌లో ఉత్తీర్ణులయ్యారు:

నెంబర్లు: 37 38 39 44 45 46 47 50 51 55 56 57 59 61 62.

రోల్ నెం. 40 41 గల అభ్యర్థులు థీసిస్‌లోనే కృతార్థులయ్యారు.

రోల్ నెంబర్లు 42 48 గల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటింపబడుతాయి.

ఎల్.ఎల్.బి. (ఫైనలు)

మెరిట్ ప్రకారం మొదటి డివిజన్:

733 ఆర్. జగన్నాథరావు.

712 ఎ. వెంకోబరావు.

537 జి. వి. నరసింహారావు.

రోల్ నెంబర్ల ప్రకారం సెకండ్ డివిజన్‌లో కృతార్థులైన అభ్యర్థులు.

నెం. 120 501 2 3 4 5 6 7 11 13 15 16 21 27 33 34 38 47 49 50 52 58 63 66 67 70 72 73 77 79 87 88 89 93 94 96 99 604 6 8 9 14 21 26 31 33 34 35 40 53 54 59 60 63 66 72 73 74 77 78 82 85 87 88 90 92 93 95 97 701 3 9 10 11 15 16 22 23 25 26 29 32 34 36 37 42 46 47 49 54 56 61 64 65 67 69 70 71 74 76 77 85 87 89 94 95 96 97 98 807 8 10 12 14 18 21 25 38 39 42 46 49 55.

1963 ఏప్రిలులో ఎల్. ఎల్. బి. (ఫయినలు) పరీక్షకు హాజరైన విద్యార్థులు 1968 సెప్టెంబరు పరీక్షలకు హాజరు కావడానికి ఆగస్టు 12 లోగా దరఖాస్తులు పెట్టుకోవాలని కంట్రోలర్ ప్రకటించారు.

ప్రధాని నమ్మినా మహారాష్ట్రకు నమ్మకం లేదు!

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులుతమకు నష్టకారులని మహారాష్ట్ర మంత్రి ప్రకటన

బౌరంగాబాద్, జులై 28

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన శ్రీశైలం ప్రాజెక్టు, మరికొన్ని నీటి పారుదల ప్రాజెక్టుల వల్లమహారాష్ట్రలో ఇరిగేషన్ దెబ్బతింటుందని మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎస్. బి. చ్యవన్ నేడు విలేఖరులకు చెప్పారు.

శ్రీశైలం ప్రాజెక్టు వల్ల, ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులవల్ల మహారాష్ట్ర కేమీనష్టం వాటిల్ల బోదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శ్రీశైలం,పోచంపాడుప్రాజెక్టుల శంకుస్థాపనత్సవాల్లో పేర్కొన్నదానిపై వ్యాఖ్యానిస్తూ మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎస్. బి, చ్యవన్ శ్రీశైలం ప్రాజెక్టు వల్ల మహారాష్ట్రకుబాగా దెబ్బతగులుతుందని తాను శ్రీ రెడ్డిని గాని మరెవ్వరినైనా సరే లెక్కలతో సహా చూపి ఒప్పించగలనన్నారు. పోచంపాడు ప్రాజెక్టు కూడా విస్తృతమైతే మహారాష్ట్రకు దెబ్బకాలగదన్నారు.

కృష్ణా గోదావరినది జలాల వివాదంలో మహారాష్ట్ర వైఖరికి 1957 లోకన్న బలం ఉన్నదనీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహారాష్ట్రతో మాటవరసకు చెప్పనైనా చెప్పకుండానే ఎన్నో ప్రాజెక్టులు కట్టిందనీ ఆయన ప్రస్తావించారు.

తాను ఢిల్లీలో కేంద్ర ఇరిగేషన్ మంత్రి డా॥ కె. ఎల్. రావును కలిసి మహారాష్ట్ర అభ్యంతరాలు తెలియచెబుతానని కూడా శ్రీ ఎస్. బి. చ్యవన్ అన్నారు.

అభిజ్ఞాన శాకుంతలం ప్రదర్శన

రాష్ట్రపతి, ప్రధాని సమక్షంలో

హైద్రాబాదు, జులై 28

మహాకవి కాళిదాస విరచిత "అభిజ్ఞాన శాకుంతలం" నృత్యనాటకముగా విజయనగరం శ్రీ గీతానృత్య కళామందిర్ వారు తయారు చేసి "రవీంద్రభారతి"లో నేటిసాయంత్రం రాష్ట్రపతి రాధాకృష్ణ ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూల సమక్షంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా రవీంద్రభారతి సాంస్కృతిక మండలి ప్రారంభోత్సవం జరిగింది. యీ సంస్కృత నృత్యనాటకము 1961లో ఉజ్జయినిలో జరిగిన అఖిలభారత సంస్కృత నాటక పోటీలలో ప్రథమ బహుమానం పొందింది.

ఈ నాటకానికి శ్రీ వసంతరావు వెంకటరావు దర్శకత్వం వహించారు.

ఈ సంస్కృత నాటకంలో శ్రీ సంపత్‌కుమార్ "జాలరి నృత్యము", కుమారి సుశీల "తిల్లాణ" శాస్త్రీయ నృత్యము, కొన్ని ఛాయా దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణలుగా ఉన్నాయి. ఈ నాటకాన్ని సమర్పించిన గీతానృత్య కళామందిర్ బృందములో సంస్కృత పండితులు, కళాకారులు, సాంకేతిక నిపుణులు మొదలగు 85 మంది ఉన్నారు. దీనికి కార్యదర్శి శ్రీ గురుజాడ సూర్యనారాయణ మూర్తి.

నేట ప్రదర్శనానికి గుజరాత్ గవర్నర్ మొహిదీన్ వాజ్‌జంగ్, మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తదితర రాష్ట్ర మంత్రులుకూడా హాజరయ్యారు.

ప్రకటన

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సబ్సిడరీ)

ప్రత్యేక చట్టంక్రింద ఇండియాలో ఏర్పాటు చేయబడినది సభ్యుల బాధ్యత పరిమితమై వున్నది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ మేనేజిమెంటు వారు

బల్దనాజిల్లా (మైసూరురాష్ట్రం)లో

దేవుల్‌గాం బ్రాంచిని

29-7-63 సోమవారము నుండి

ప్రారంభించుచున్నామని తెలుపుటకు సంతసించుచున్నారు.

మంచి సువాసనకి, రుచికి

లంసా చాకొలేట్ టీని

లాసా స్పెషల్ టీని

ఎల్లప్పుడు ఉపయోగించండి

అన్ని పాపులలోను దొరుకును.

LAMSA Chocolate Tea — FINE FLAVOUR — BEST COLOUR — CHOCOLAT TASTE — SPECIAL BLEND

Lasa Special Tea

నీలగిరి టీ ఎంపోరియం

మొజంజాహి మార్కెట్, హైద్రాబాద్.

త్వరపడండి! త్వరపడండి!!

గొప్ప తగ్గింపు అమ్మకం

10 శాతం నుంచి 25 శాతం వరకు

కొలది రోజులు మాత్రమే

బెనారస్, కంచి, బెంగుళూరు, ధర్మవరంపట్టు చీరలు, గద్వాల, వరయూరు, సేలం, మధుర, కోయంబత్తూరు మొదలగు అన్ని విధముల చేనేత చీరలపై

బెజుగం వెంకయ్య

(B. Venkiah)

రాష్ట్రపతిరోడ్ - సికింద్రాబాద్

ఫోన్: 72848

పబ్లిక్ రంగంలో ఉక్కు కర్మాగారాలపై సమగ్ర పరిశీలన

ముగ్గురు సభ్యులతో సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, జులై 27

పబ్లిక్ రంగంలోని ఉక్కు కర్మాగారాలపై సమగ్రపరిశీలన జరిపే నిమిత్తము కేంద్రప్రభుత్వం, భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ ముగ్గురు సభ్యులతో కూడిన ఒక సంఘాన్ని ఏర్పాటు చేసిందని ఇక్కడ అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. ఈ పరిశీలన సంఘంలో కేంద్ర మంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శి శ్రీ ఎస్.రత్నం అధ్యక్షులుగానూ, రైల్వే మండలి సభ్యుడుగా [ఇంజనీరింగ్ వ్యవహారాలు] పనిచేసి రిటైరైన శ్రీ బి.ఎస్.సింధు, మద్రాసు రాష్ట్ర పబ్లిక్ వర్క్సుశాఖ ప్రత్యేక చీఫ్ ఇంజనీరుగాపనిచేసి రిటైరైన శ్రీ యు. ఆనందరావు సభ్యులుగానూ, నియమితులయ్యారు.

ఈసంఘం పరిశీలించే అంశాలు ఇవి: పబ్లిక్ రంగంలోని హిందూస్తాన్ స్టీల్ లిమిటెడ్ కంపెనీకిచెందిన మూడు ఉక్కు కర్మాగారాలు- భిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్ కర్మాగారాల ప్రథమ దశకు సంబంధించిన వివిధ సమస్యలను గురించి అందులోనూ [ముఖ్యముగా సంప్రదింపుదారులతో జరిగిన ఒప్పందాలు, ప్రాజెక్టు నివేదికలు, కాంట్రాక్టులు, సిబ్బంది శిక్షణ నిమిత్తం జరిగిన ఏర్పాట్లవంటి విషయాలకు సంబంధించిన సమస్యలను గురించి ఈ సంఘం పరిశీలన జరుపుతుంది. గత అనుభవం మనసులో ఉంచుకొని పూర్వము వచ్చిన ఇబ్బందులే మళ్ళీ ఎదుర్కొనవలసిరాకుండా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలను సూచించడమే ఈ సమగ్ర పరిశీలనయొక్క ప్రధాన లక్ష్యం.

రూర్కెలా ఉక్కు కర్మాగారంలో బ్లాస్టుఫర్నేసులు, ఉక్కు సామగ్రుల తయారీ మిల్లులకు సంబంధించి సివిల్ ఇంజనీరింగ్ పనుల నిమిత్తం ఇచ్చిన కాంట్రాక్టుల విషయమై ఈ సంఘం ప్రత్యేక పరిశీలన జరుపుతుంది. హిందుస్థాన్ ఉక్కు కర్మాగారాల లిమిటెడ్ కంపెనీ చేసుకొన్న ఇతర కాంట్రాక్టులను కూడా ఈ సంఘం పరిశీలిస్తుంది. రూర్కెలాలోని విద్యుదుత్పాదన కేంద్రం శాలూకుభర్చుఅంచనాల పెరుగుదల విషయముకూడా ఈసంఘం పరిశీలన జరుపుతుంది.

ఈ పరిశీలన సంఘం పబ్లికు అకౌంట్సు సంఘం సిఫార్సులపై యేర్పాటు చెయ్యబడిందనీ, తమనివేదికను 1963, డిసెంబరు 31వ తేదీలోగా రాష్ట్రపతికి అందచేయవలసిందిగా ఈసంఘాన్ని కోరడం జరిగిందని తెలుస్తున్నది.



పోచంపాడు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రధాని శ్రీ నెహ్రూ ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలిస్తున్నప్పుడు దృశ్యం. చిత్రంలో ప్రధాని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, నీటివనరులు విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, చీఫ్ ఇంజనీరు శ్రీ టి. మల్లారెడ్డిని చూడవచ్చు.

జోగిపేటలో విద్యుచ్ఛక్తి సరఫరా లోపం

(గోలకొండ పత్రిక విలేఖరి)

జోగిపేట, జులై 27

జోగిపేటపట్టణములో విద్యుచ్ఛక్తి సక్రమంగా సరఫరా కాకపోవడం వల్ల ప్రజలు అనేకబాధలకు గురి అవుతున్నారు. ఈ పట్టణములో పెద్దపెద్ద రైసు మిల్లర్లు ఉన్నవి. కమీషన్ దుకాణములు యున్నందున ఆదివారం సంత దినము వస్తువిక్రయముచేయుటకువస్తూంటారు. తూకములు జరుగుచున్నప్పుడు మిల్లర్లు నడుచుచున్న సమయములో ఆగిపోవటముపలన అనేకబాధలకు గురికావలసి వస్తున్నది. బోర్డు చెయిర్మెన్ శ్రీ వి. నరసింగరావు యిక్కడికి వచ్చినపుడు ఈ లోపాలను వివరించగా యిక్కడి అధికారులను హెచ్చరించి వెళ్ళినాడు నాటినుండి నేటివరకు లోపాలు యెక్కువ జరుగలేదు.

కావున పై అధికారులు లోపము యెక్కడ జరుగునున్నదో పరిశీలించి ముందుకు పై లోపాలు జరుగకుండ చూడగలరని ప్రజలు కోరుతున్నారు.

.....

ఉత్తర సరిహద్దు పరిస్థితి

న్యూఢిల్లీ, జులై 28

ఉత్తర సరిహద్దులలో చైనీస్ సైన్యాల కేంద్రీకరణ సాగుతూనే ఉన్నది.

సరిహద్దు తాజా పరిస్థితిపై అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ విదేశ వ్యవహారాల ప్రతినిధి పై అంశాన్ని తెలియచేశారు, కరీంగంజ్ సమీపంలో ధుంబరి ప్రాంతమందు పాక్ సైనికులు కందకాల త్రవ్వుతున్నారని ఈ ప్రాంతంలో పాక్ సైన్యాలు సమీకరించబడుతున్నవని మీరు చెప్పారు.

వచ్చేవారం రక్షణ మంత్రి కాశ్మీర్ ప్రయాణం

శ్రీనగర్, జులై 28

వచ్చే వారం మొదటి వారంలో కాశ్మీర్‌కు రక్షణ మంత్రి పై. బి. చ్యవన్ మూడురోజుల మకాంపై వెళ్ళుతున్నారు. శ్రీ చ్యవన్ రక్షణ మంత్రి అయిన తర్వాత కాశ్మీర్‌కు వెళ్ళడం ఇదే ప్రథమం కాగలదు

"వాయిస్ ఆఫ్ అమెరికా" తో ఒప్పందం దేశానికే సిగ్గుచేటు

మాజీ రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ తీవ్ర విమర్శ

మదురై, జులై 28

వెయ్యి కిలోవాట్ల శక్తిమంతమైన ట్రాన్స్ మిటరును నెలకొల్పడానికి వాయిస్ ఆఫ్ అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందం "దేశానికే సిగ్గుచేటు" అని మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ తీవ్రంగా విమర్శించారు.

ఆత్మగౌరవంగల ఏదేశం అయినా సరే. మీదు మిక్కిలి ఇండియా వంటి అలీన దేశం వాయిస్ ఆఫ్ అమెరికా ద్వారా ప్రసారాలు చేయజాలదని ఆయన అన్నారు.

ఇక్కడొక బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

వాయిస్ ఆఫ్ అమెరికా ద్వారా ప్రచారానికి మనం అనుమతించడం వల్ల మనంతట మనం ప్రచ్ఛన్న యుద్ధానికి ఒక వర్గం తయారుచేసుకున్నామని మీనన్ చెప్పారు.

ఆత్మగౌరవంగల ఏ వ్యక్తీ, ఏ దేశమూ వాయిస్ ఆఫ్ అమెరికా ద్వారా ప్రసారాలు చేయదనీ, గత పదిహేనేళ్లుగాద్వేషాన్ని అరాచకాన్ని వాయిస్ ఆఫ్ అమెరికా ప్రచారము చేస్తున్నదని మీనన్ అన్నారు.

దేశంలో పైరవీలంగల ప్రజలు ఉన్నంతకాలం, భారత భూభాగము నుండి వాయిస్ ఆఫ్ అమెరికా ప్రసారము చేయదని అన్నారు.

శివంగులవల్ల మరణాలు

లక్ష్మింపూర్-ఖేరి, జులై 28

గడచిన రెండు నెలలలో లక్ష్మింపూర్ ఖేరిలలో 75 మంది శివంగుల వాతబడి చనిపోవడమో లేక గాయపడటమో జరిగింది. ఈ ప్రాంతంలో శివంగుల బెడద అధికంగా ఉన్నది. రోజూ ఇదిఒకరిద్దరిని పొట్టబెట్టుచుంటున్నవి.

రాజకీయ పార్టీల మధ్య సహనం ఆవశ్యకత

పాటిల్ ఉద్ఘాటన

బొంబాయి, జులై 28

దేశం ప్రగతిని సాధించాలంటే రాజకీయపార్టీలమధ్య ఇతోధికమయిన సహనం ఉండవలసిన ఆవశ్యకతఉందని కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్ నిన్న ఇక్కడ చెప్పారు.

రాజకీయ నాయకులు, ప్రజలు పరస్పర అభిప్రాయాల పట్ల గౌరవము పెంపొందించుకోవాలని ఆయన అన్నారు.

నిజామాబాద్ పరిషత్తుభవనం శ్రీ నూతన వైశ్యపాఠశాలకు నేడేరాష్ట్రపతి ప్రారంభోత్సవం



శ్రీ నూతన వైశ్య పాఠశాల (మాజీ భవనం)

(గోలకొండపత్రిక ప్రతినిధి)

నిజామాబాద్, జులై 28

నిజామాబాద్ జిల్లాలో శ్రీ నూతన వైశ్యపాఠశాలను ఏర్పాటు చేయాలని ప్రథమంగా శ్రీ [illegible] వైశ్య సంఘ సర్వసభ్య సమావేశములో నిర్ణయించారు. పాఠశాలను నవంబరు 4-1944 లో ఐదుగురు విద్యార్థులు ఒక ఉపాధ్యాయునితో ప్రారంభించారు. ఈ పాఠశాల 1954 లో మాధ్యమిక పాఠశాలగా మారినది. ప్రతిసంవత్సరము విద్యార్థులసంఖ్య పెరుగుచున్నందున. ఒక భవనం నిర్మించాలని నిర్ణయించారు. పాఠశాల నిర్మాణకమిటీని ఏర్పాటు చేశారు. 1958 లో ఉన్నత పాఠశాలగా ఇది రూపొందినది. ప్రస్తుతము "మాజీ భవనము" అను పేరుతో శ్రీ నూతన పాఠశాల నిమిత్తము ప్రత్యేకమైన ఒక భవనము నిజామాబాద్‌లోని అజంరోడ్డుపైన నిర్మించినారు. ఈ భవనమునకు శ్రీ గజవాడ మాణిక్యం, పట్టణ మున్సిపాల్టీ భూమిని విరాళముగా ఇచ్చారు. మరికొంతభూమి ఖరీదు చేయనైనది. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ భవనానికి శంకుస్థాపన చేసినారు. భవన నిర్మాణము రెండులక్షల ఎనభై అయిదువేల రూపాయలతో నిర్మించబడినది. ప్రభుత్వము 75 శాతము విరాళమిచ్చినది. ప్రభుత్వము 165 వేల రూపాయలను అంచనాప్రకారము మంజూరుచేసినది. కాని ఇంకా 47813 రూపాయలు ప్రభుత్వమునుండి రావల్సిఉంది. పాఠశాల కమిటీ దాదాపు రు. లక్షా 20 వేలు చందాలను ప్రోగుచేసి భవనమునైన ఖర్చుపెట్టినట్లని తెల్సినది. అనేక సంవత్సరములనుండి శ్రీ పాత్రి బాలరాజయ్యగుప్త అధ్యక్షులుగా వ్యవహరించుచున్నారు. వీరు గంజులో ప్రముఖ వ్యాపారస్తులు, గట్టికృషి చేయుటకు వెనుదీయకుండ నిరంతరం పాఠశాల భవననిర్మాణమునకు పాటుపడినారు. శ్రీ ముక్క చంద్రశేఖరుగుప్త కార్యదర్శిగా పనిచేసి భవననిర్మాణం గురించి పాఠశాల అభివృద్ధికి చాలా కృషిచేశారు. వీరు గాంధీగంజులో ప్రముఖ బట్టల వర్తకులు, యువకులు, ప్రస్తుతము శ్రీ ధర్మబాబుగుప్త కార్యదర్శిగా ఉన్నారు. వీరు పాఠశాల భవననిర్మాణము కొరకు, పాఠశాలకొరకు విరాళ గ్రహణపడినారు. ఉప్పల నాగనాథ సేటు 2 న్నరవేల రూపాయలు ఇచ్చినారు. శ్రీ ముక్కఅయోధ్యం మాజీ భవననిర్మాణ కమిటీ అధ్యక్షులుగా ఉంటున్నారు. ప్రస్తుతము పాఠశాలలో 850 మంది విద్యార్థులు విద్యనభ్యసించుచున్నారు. 22 మంది ఉపాధ్యాయులు విద్యాబోధనచేయుచున్నారు.

ఈనెల 29వ తేదీన రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఈ భవనానికి ప్రారంభోత్సవము చేయనున్నారు.

జిల్లా పరిషత్తు భవనం

నాలుగు లక్షల రూపాయల వ్యయంతో నిర్మితమైన నిజామాబాద్ జిల్లా పరిషత్తు భవనాలకు భారత రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఈ నెల 29 వ తేదీ సాయంత్రం 4 గంటలకు ప్రారంభోత్సవము చేయుచున్నారు.

ప్రారంభోత్సవ సభకు ముఖ్యమంత్రి సంజీవరెడ్డి అధ్యక్షత వహించనున్నారు. జిల్లా పరిషత్తు భవన నిర్మాణం గురించి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కొటుపల్లి హన్మంతరెడ్డి గట్టిగా కృషి చేసి నిర్మాణము పూర్తి అయ్యేవరకు నిరంతర కృషిచేసినారు. ఈ భవనమునకు కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్న రోజులలో శ్రీ సంజీవరెడ్డి శంకుస్థాపన చేసినారు. 29 వ తేదీ రాష్ట్రపతికి రైల్వే స్టేషన్‌లో ఘనముగా స్వాగతము ఇచ్చేందుకు పట్టణములో ఆయిల్ పెయింటులతో కమానులు నిర్మించినారు రైల్వే స్టేషన్ నుంచి తిలక్ ఉద్యానవనము ముందునుంచి, రాష్ట్రపతి రోడ్డు, గాంధీచౌక్, గాంధీగంజ్, గోదాంరోడ్డునుంచి లెక్చరర్ భవనమునకు వెళ్ళగలరు 4 గంటలకు కంఠేశ్వర్‌లో జిల్లా పరిషత్తు భవనమునకు రాష్ట్రపతి ప్రారంభోత్సవము చేయగలరు. మున్సిపాల్టీ, జిల్లా పరిషత్తువారు గౌరవ స్వాగత పత్రములు సమర్పించగలరు.

....—

రాష్ట్ర మంత్రుల సంఖ్య పెరిగే సూచన

రాష్ట్ర కాంగ్రెసులో తగాదాల తొలగింపునకు పరిష్కార పథకం

హైదరాబాద్, జులై 28

రాష్ట్ర కాంగ్రెసు నాయకుల మధ్య రాజీ కుదుర్చుటకు కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పేర్కొన్న పరిష్కార పథకంపై ఇంతవరకు యెలాంటి నిర్ణయాలు తీసుకోలేదని తెలుస్తున్నది.

కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సేసిన సూచన ప్రకారం రాష్ట్ర మంత్రి మండలిలో ప్రత్యర్థి వర్గానికి చెందిన మరోముగ్గురికి స్థానం కల్పించవలసి ఉంటుందట ఇదేవిధంగా పార్టీ స్థాయిలో కూడ కేంద్ర హోంమంత్రి సూచించిన పరిష్కారమార్గం దృష్ట్యా రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షపదవిని శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య మరోటరమ్ నిర్వహించవలసి ఉంటుంది. కార్యవర్గములో ఇద్దరు ప్రత్యర్థివర్గానికి చెందిఉంటారు. కేంద్ర హోంమంత్రి సేసిన ఈ సూచనలపై సమాలోచనలుజరుగుతున్నాయని ఇంతవరకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని తెలియవచ్చింది.

లేఖావళి

సదాశివపేటలో బస్సు షెడ్డు అవసరం

ఆర్యా!

సదాశివపేట స్థానికులు బస్సు స్టాండువద్ద ప్రయాణీకుల సౌకర్యార్థం షెడ్డు లేకపోవడమువల్ల నానాఇబ్బందులకు గురిఅవుతున్నారు. వర్షాకాలం, ఎండాకాలములయందు ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి అవస్థలకు ఎరఅవుతున్నారు. ముఖ్యంగా స్త్రీల దురవస్థ చెప్పనలవికాదు.

ఇక్కడికి ప్రతిదినము మూడురూట్ల నుండి సుమారు ఇరువది బస్సులు వచ్చిపోవుచుండును. కాని ప్రయాణీకులకు తలదాచుకునేసౌకర్యములులేవు. ఆర్.టి.సి. అధికారులు ప్రయాణికుల అవస్థను అర్థముచేసుకొని శ్రద్ధగైకొంటే మునిసిపాలిటీవారు తగు స్థలం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తున్నది. కావున ఆర్.టి.సి. వారు ప్రయాణికుల యిబ్బందులపట్ల తగు శ్రద్ధ వహించి షెడ్డు నిర్మాణము సత్వరమే జరపాలి. అంతేకాక బస్సులు సరియగు వేళలయందు నడుచునట్లు అజ్మాయిషీ చేసే నిమిత్తము కంట్రోలరును ఇక్కడ నియమించడం ప్రధాన అవసరము.

ఇట్లు

జి. సంగమేశ్వర్

మంత్రి, ఆర్యసమాజము.

దక్షిణ భారత హిందీ సభ రజతోత్సవాలు: ప్రతినిధులకు అగౌరవం

ఆర్యా!

దక్షిణ భారత హిందీ ప్రచారసభ (ఆంధ్రశాఖ) రజతజయంతి ఉత్సవాలు జులై 21; 22 తేదీలలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగినవి. ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి దాదాపు రెండువేల ప్రతినిధులు హాజరైనట్లు తెలుస్తున్నది. అందులో రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇంకా తదితర కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొంటున్నారని ఉత్సవాలను తిలకించేందుకు యింకాచాలామంది హిందీ అభిమానులు కూడా వచ్చారు.

కాని ఈ ఉత్సవాలవల్ల హిందీ భాషాభివృద్ధికి జరుగుతున్న సంఘ సభలగల భాషాభివృద్ధికి తోడ్పడినట్లు స్పష్టంగా కనబడింది. కేవలము వారి మహాసభలలో తమ వ్యక్తిగత పలుకుబడికోసమే ప్రతినిధులవద్దగా రు. 4/- ప్రకారం వసూలుచేసి ఉత్సవాలను జరిపినట్లుగా తోస్తున్నది.

ఇకపోతే ప్రతినిధులకు ఆహ్వానాలు గాని, కనీసం కార్యక్రమాల వివరాలు గాని తెలుపలేదు అయినప్పటికీ ప్రతినిధులు దినపత్రికల ద్వారా తెలుసుకొని రాజధాని నగరానికివస్తే, వారికి సరియైన వసతులు వగైరాలు కల్పించకపోవుట విచారకరము. తర్వాత ప్రతినిధులు తమప్రాతినిధ్యపు కార్డులు భోజన టికెట్లు తీసుకొనుటకు కార్యాలయానికి వెళ్ళితే అక్కడ "క్యూ" పద్ధతిలో వెళ్ళిన ప్రతినిధులను అమర్యాదతో, మాట్లాడడం కొందరికి ఇత్తిగాపలకరించకుండానే కోపపడడము జరిగింది. ఒకే ప్రాంతమునుండి వచ్చిన వారికి వసతులు వేరువేరుగాను, భోజనటిక్కెట్లు వేరుగాను యిచ్చారు.

అయితే కాచిగూడతో పున్న ప్రతినిధులు భోజనానికి మైసూరు కేఫ్‌కు వెళ్ళి; తర్వాత భోజనానంతరం కాచిగూడ వెళ్ళి తిరిగి మహాసభకు రవీంద్ర భారతికివస్తే, వాహన ఖర్చులు భోజన ఖర్చుల కంటే మించిపోయాయి.

ఇక మహాసభల్లో ప్రతినిధులకు బాల్కనీలో వసతి కల్పించడము హిందీపై అభిమానంలేని వ్యక్తులకు ప్రత్యేకంగా కుర్చీలను రిజర్వుడుచేయడము జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని హిందీ ప్రేమి మండలులద్వారా హిందీ ప్రచారం జరుగుచున్నది. కాని ఆ మండలి అధ్యక్షులకు కనీసం కూర్చునుటకు వసతులు కల్పించలేదు. మరియు హిందీ ప్రచారకులను ఎక్కడో వెనుక భాగంలో కూర్చోబెట్టడం జరిగింది.

దీనివల్ల హిందీ మండలులతో, హిందీ పండితులుగా ప్రచారకులుగా పని చేస్తున్న వారి కంటే హిందీ వ్యతిరేకులకే దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆహ్వాన సంఘ సభ్యులు అగౌరవపరచడము చాలా శోచనీయంగా ఉన్నది. ప్రత్యేక ఆహ్వానములను కూడా ఆశించినచవచ్చును, అయితే ప్రతినిధులకు గూడా ప్రత్యేకంగా వసతులను కల్పించాలి.

తర్వాత మహాసభలో ప్రతినిధుల సమావేశము, విషయ నిర్ణయ సభ, తీర్మానాలు యింకా తదితర విషయాలను గురించి చర్చించడముగాని లేదు. ప్రేమీ మండలి సమావేశంలో ఉపన్యసించిన వారల గోడ్డు వినుటకు సభా కార్యకర్తలుగాని, కార్యదర్శిగాని అచ్చట లేరు. కవిసమ్మేళనములో ముందుగా నిర్ణయించిన ప్రకారం ఒకరిద్దరు తప్ప మిగతా వారు రాలేదు తెలుగు కవులు పేరిట పిన్నకవులను తెచ్చారు. పెద్ద కవులను ఆహ్వానించకపోవడానికి ఆశ్చర్యమేమిటో తెలియదు.

అసలే హిందీ భాషకు వ్యతిరేకత గల రోజుల్లో హిందీని అభిమానించి నిస్వార్థసేవ చేయుటకు పూనుకొన్న ప్రతినిధులకు తగు గౌరవ ప్రపత్తులు చూపనిచో సభ కార్యక్రమములు సాఫీగా నడచుట కష్టమని వేరేచెప్పనక్కరలేదు. ఈ సహాసభ ఏర్పాట్లు ప్రతినిధులకు నిరాశకలిగించినది. ప్రతి రాజకీయ ఇంకా ఇతర మహాసభలలో ప్రతినిధులకే ప్రత్యేక వసతులుంటాయి. మరి పై మహాసభలో యిలాంటి ఆచారాన్ని ఎందుకు పాటించలేదో తెలియదు.

ఇట్లు

ఆర్. వి. శేషాద్రి

తెలంగాణాకు ఆశాజ్యోతి పోచంపాడు

ఆర్యా!

భారత రాజ్యాంగానికి 26 జనవరి 1950 యొతపవిత్ర దినమో 26జులై 1963 కూడా తెలంగాణకు అంత పవిత్రదినము. పోచంపాడు ప్రాజెక్టుకు మనప్రియతమ నాయకుడు ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు శంకుస్థాపన చేశారని [illegible] ఆనందఉత్సవాలు జరుపుకుంటున్నారు. గత పదిసంవత్సరాల నుండి కలలుగంటున్న పోచంపాడు ప్రాజెక్టు ఈనాటినుండి కార్యరూపానికి వస్తున్నదుకు ప్రతిరైతు అత్యంత ఉత్సాహము పొందుచున్నాడు.

నీటివనరులు లేని తెలంగాణ ప్రాంతము రైతులు తరతరాలనుండి తగిన ఫలితం పొందలేక తల్లడిల్లుచున్నారు. భగవంతుని కరుణా కటాక్షము వల్ల వర్షాలు సంపూర్ణముగ కురిసిచెరువులు, కుంటలు పరిపూర్ణముగ నిండిననే తప్ప వరిపంట పండటానికి అవకాశములేదు. లేనిచో యిక్కడి రైతాంగానికి ఆహారోత్పత్తికి యితర మార్గాలేమీలేవు. ఎంతోమంది రైతులు తమకున్నభూములను కాయకష్టముతో సారవంతముగ చేసుకొని సేద్యముచేసిన తగిన ఫలితం రాక అప్పులపాలయినారు.

భూములుండి కూడా బాగు పడకపోయితిమని బాధపడుచు కొంతమంది కూలిపనులపై పొట్ట పోసుకోటానికి పట్టణాలకు వలస పోయినారు. లక్షల ఎకరాలభూమి నీటి సదుపాయములు లేనందున వీడుపడియున్నది. ఇటువంటి క్షేత్రము భారతావనికి భాగ్యదేవత అయిన పోచంపాడు శంకుస్థాపనతో సుభిక్షముగమారి అనతి కాలములోనే సారవంతమయి సస్యశ్యామలముగ రూపొంద గలదని ఆశించ వచ్చును. రైతులోకంలో ఆశాజ్యోతి వెలిగించి తెలుగునాట వెలుగుబాట వేయుచున్న మన ప్రియతమ నాయకుడయిన పండిత జవహర్‌లాల్ నెహ్రూ గారికి తెలంగాణ రైతాంగం యెంతయో కృతజ్ఞులయి యుండగలరు.

జగిత్యాల ఇట్లు

వనమాల లక్ష్మణ్

మాస్కో ఒప్పందంపట్ల భారతకమ్యూనిస్టు పార్టీ హర్షం

న్యూఢిల్లీ, జులై 29

అణ్వస్త్రపరీక్షలను నిషేధించుటపై మాస్కోలో జరిగిన మూడు దేశాల ఒప్పందానికి భారత కమ్యూనిస్టుపార్టీ నిన్న హర్షాన్ని వెల్లడిస్తూ ప్రపంచములోని అన్ని దేశాలు ఈ ఒప్పందముపై సంతకాలు చేయాలన్నఅభిప్రాయాన్ని వ్యక్తము చేసింది. అన్ని రకాల అణ్వస్త్ర పరీక్షలను ప్రపంచ వ్యాప్తముగా నిషేధించాలని భారతకమ్యూనిస్టుపార్టీ తన అభిప్రాయములో పేర్కొన్నది.

మార్చితిమి

మా ప్రత్యర్థుల వదంతులకు తావు నీయకుండుటకు గాను ఈ ప్రకటన చేయుచున్నాము. ప్రజల సౌకర్యార్థమై మా సుల్తాన్ బజారులోని షోరూమును, నిజాంషాహి (జవహర్ లాల్) రోడ్డులోనున్న "జనతా ఆప్టిషియన్స్" కు మార్చితిమి. దీనియందే వారి నివాసము, కర్మాగారము గలవు. రెండు షోరూములుండుటవలన ప్రజలకిబ్బంది కలుగుచుండుటనుబట్టియే యిట్లు చేసితిమి. ఇప్పుడు మీరట్లు రెండు షోరూములకు తిరుగుటయందు శ్రమ, ధన, కాల నష్టములు లేకుండ (ఒక్కటే ఒక్క జనతా ఆప్టిషియన్స్‌ను ఉంచినాము.)

మా ప్రత్యేకతలు:-

కంటి పరీక్ష నూటికి నూరుపాళ్ళు ఖచ్చితముగా జరుగును. సరసమైన ధరలకు స్థాయినందుకొనిన కంటి అద్దములు మావద్ద దొరుకును. పైగా మా వాడుక దార్ల (గిరాకీల) నుండి పరీక్ష ఫీజు గూడ తీసికొనబడదు.

50 ఏండ్ల నుండి ఉంటున్న షోరూము, కర్మాగారము, కండ్ల దవాఖానాలపై మరియు తాత తండ్రుల తరముల నుండి వచ్చుచున్న అనుభవముపై నమ్మకముంచండి.

మేనేజర్

షోరూమ్, కార్ఖాన మరియు కండ్ల దవాఖాన

డా॥ ఎస్. ఎం. లుక్మాన్

జనతా ఆప్టిషియన్స్

జవహర్‌లాల్ (నిజాంషాహి) రోడ్, హైదరాబాద్ (ఆం. ప్ర.)

ఫోన్ క్రొత్త నెం. 41141

వ్యవసాయేతరభూములపై పన్నువేసే హక్కు

రాష్ట్ర శాసనసభకు కలదని స్పీకర్ రూలింగ్

హైదరాబాద్, జులై 27

వ్యవసాయేతర భూములపై పన్ను విధిస్తూ శాసనాన్ని చేసే అధికారము రాష్ట్ర శాసన సభకు గలదని నేషనల్ డెమొక్రాట్స్ నాయకుడు శ్రీ కె. నేటి విశ్వనాథం, వావిలాల గోపాలకృష్ణయ్య (ఇం) లేవదీసినపాయింట్స్ ఆఫ్ ఆర్డరుపై రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ బి.వి. సుబ్బారెడ్డి రూలింగ్ ఇచ్చారు.

రాజ్యాంగపు 7 వ షెడ్యూలులో రాష్ట్రాల పద్దుకింద గల ఏ ఐటమ్ క్రిందికి గూడా వ్యవసాయేతర భూములు రావని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఒక వేళ్ళ వ్యవసాయేతర భూములు రాష్ట్రాల పరిధిలోనికి వచ్చినా స్థానిక సంస్థలు వీనిపై పన్ను వేస్తున్నందున ఆ అధికారము స్థానిక సంస్థలకు దత్తం చేయబడిందని వ్యవసాయేతర భూముల (మదింపు) బిల్లు రెండవపరిశీలన ప్రారంభించబడే ముందు ఈనెల 23 వ తేదీన అభ్యంతరాలు లేవనెత్తారు. శ్రీ విశ్వనాథము ప్రస్తుత చర్య స్థానిక సంస్థలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం గూడా ఈ విధంగా పన్ను వేసినటుల అవుతుందని గూడా సూచించారు.

స్పీకర్ ఈఅభ్యంతరాలత్రోసివేస్తూ రాజ్యాంగపు ఏడవ షెడ్యూలులోని ఐటమ్‌లలో గల "భూములపన్ను" క్రిందికి వ్యవసాయేతర భూములు వస్తాయని ఈ భూములపై రెండు పన్నులు వేసినట్టవుతున్నా ఆ విధంగా ద్వివిధ పన్నులు వేయబడుతున్న పద్దులు ఎన్నో ఉన్నాయని స్పీకర్ తమ రూలింగ్‌లో తెలిపారు.

కృశ్చేవ్‌తో ఇందిరా గాంధీ సమావేశం

మాస్కో, జులై 28

నేడు క్రెమ్లిన్‌లో సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌ను శ్రీమతి ఇందిరా గాంధీ కలిశారు. వీరు స్నేహపూర్వకంగా మాట్లాడుకున్నారు. సోవియట్ సాంస్కృతిక శాఖ మంత్రిణి శ్రీమతి యన్ పెరినా ఫురుసేవా మాస్కోలోని భారత రాయబారి టి. ఎన్. కౌల్ వీరి సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ లాల్ కృశ్చేవ్‌ను ఈ సమావేశంలో మరొకమారు భారతదేశానికి రావలసినదిగా ఆహ్వానించారు. కృశ్చేవ్ తమకు భారతదేశానికి రావాలనే ఉన్నదని కాని ప్రస్తుతం రాలేనని తెలిపారు. ప్రధాని నెహ్రూ సోవియట్ వస్తే బాగుంటుందన్నారు.

కాశ్మీర్ ప్రభుత్వ ప్రత్యేక పోలీస్ సిబ్బంది

కొండ ప్రాంతాలలో పనిచేయడానికి ఏర్పాటు

శ్రీనగర్, జులై 29

కొండ ప్రాంతాలలో యుద్ధం చేయడానికి అవసరమైన సైనిక బాధ్యతల స్వీకరించడానికై సరిహద్దులలో నియోగించే దురు కాశ్మీర్ ప్రభుత్వం ప్రత్యేక పోలీస్ సిబ్బందిని ఏర్పరుస్తున్నది.

ఇండియా-నేపాల్ వాణిజ్య సంప్రదింపులు

న్యూఢిల్లీ, జులై 28

ఇండియా నేపాల్ ప్రతినిధి వర్గాల మధ్య వాణిజ్య సంప్రదింపులు సంతృప్తి తరంగా సాగుతున్నాయి. మొన్న ఈ ప్రతినిధి వర్గాలు రెండు ప్రాథమిక సంప్రదింపుల జరిపాయి. సోమవారం తిరిగి సంప్రదింపులు ప్రారంభమవుతాయి.

శ్రీ వావిలాల తీర్మానానికి అనుమతి నిరాకరణ

హైదరాబాద్, జులై 28

తెలుగును రాష్ట్ర అధికార భాషగా చేయాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇం) ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టదలవగా రాష్ట్ర శాసనసభ అనుమతివ్వలేదు. ఈ తీర్మానానికి అనుకూలముగా 64 ప్రతికూలముగా 83 మంది సభ్యులు ఓటు చేశారు.

తెలుగును ఇప్పుడే అధికార భాషగా చేయడానికి కొన్ని ప్రత్యక్ష ఇబ్బందులున్నాయని ప్రభుత్వం తాత్కాలిక స్థాయిలో అధికారిక వ్యవహారాలకై తెలుగును ప్రవేశపెట్టుటకు తగు చర్యలు తీసుకున్నదని రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు. ప్రభుత్వం ప్రయివేటు సభ్యుని బిల్లులోని అంశాలతో ఏకీభవిస్తున్నదని సరైన సమయంలో ప్రభుత్వమే తగు శాసనాన్ని చేయగలదని తెలిపారు.

నెహ్రూకు నేపాల్ పత్రిక ప్రశంసలు

న్యూఢిల్లీ, జులై 23

నేపాల్ ముఖ్యపట్టణం భాట్మాండు నుంచి ప్రచురింపబడే "కామనర్" అన్న దిన పత్రికలో ఒక వ్యాసరచయిత ఒక వ్యాసములో భారత దేశపు నాయకుడు శ్రీ నెహ్రూ ఆ దేశపు వ్యవహారాలను నిర్వహించిన తీరుమీద ఆయన నేపాల్‌తో వ్యవహరించేపద్ధతి మీద, నేపాల్ ఆయనతోవ్యవహరించే పద్ధతిపైన నేపాల్ భవిష్యత్తు చాలా వరకు ఆధారపడిఉంది అని వ్రాశాడు. "ప్రపంచ వ్యవహారాలలో శ్రీ నెహ్రూ పాత్రి యిప్పుడే ప్రారంభమవుతున్నదని నా వ్యక్తిగత భావం. శ్రీ నెహ్రూ భావాలకు అనుగుణముగా పెరిగిందే సంఘటనలు రానున్న 30 సం

సెంట్రల్ మరియు వెస్టర్న్ రైల్వేలు

నోటీసు

భారత రైల్వేలలో మొదటితరగతి ప్రయాణీకులు మరియు ఎయిర్ కండిషన్డు కంపార్టుమెంట్ ప్రయాణీకులు సామానును తీసుకొని వెళ్లు నిబంధనలలో నేయబడిన ప్రధానమైన మార్పు 1963 ఆగస్టు మొదటి తేదీనుండి వస్తున్నందున ప్రజలకు ఇందుమూలకముగా తెలియజేయబడుచున్నది:-

క్రింద తెలుపబడిన పరిమాణములకు మించి ఉండు ట్రంకులు, సూట్ కేసులు, పెట్టెలు, ప్రయాణీకుల కంపార్టుమెంట్‌లలోకాక బ్రేక్ వ్యాన్‌లలో తీసుకొని వెళ్ళవలసి ఉంటుంది:-

పొడవు	100	సెంటీమీటర్లు
వెడల్పు	60	,, ,,
ఎత్తు	25	,, ,,

పై ప్రమాణములకు మించిన ట్రంకులు సూట్ కేసులు, పెట్టెలు ప్రయాణీకులవెంట కంపార్టుమెంట్‌లోనే తీసుకొనివెళ్ళిన ఎట్టి ఉచిత మినహాయింపులు యివ్వక పూర్తి బరువుకు ఛార్జి చేయబడుతవి. ఒకవేళ ప్రయాణపుమధ్యలో ఇట్టిసామానును ప్రయాణీకుల పెట్టెనుండి బ్రేక్ వ్యాన్‌కు మార్చినచో ఆ విధముగా మార్చబడిన స్థలమునుండి ప్రయాణీకులకు యివ్వబడు మినహాయింపు ఆలగ్గేజిపై ఇవ్వబడుతుంది. కాని మొత్తపు ప్రయాణపు దూరమునకు ఇవ్వబడదు.

పైనిబంధన పూర్తి కంపార్టుమెంటు తమకొరకు రిజర్వు చేసుకున్న ప్రయాణీకులకు వర్తించబోదు. ఈ నియమముల ఉల్లంఘించిన వారినుండి పూర్తి లగ్గేజి ఛార్జి వసూలుచేయబడుతుంది.

మొదటి తరగతి మరియు ఎయిర్ కండిషన్డు ప్రయాణీకులు అందువల్ల తమ స్వంత అవసరములకు సరిపోవు కొద్ది సామానునే తమ ప్రయాణంలో తీసుకొని వెళ్ళవలెనని యెక్కువ సామాను తీసుకొనివెళ్ళి కంపార్టుమెంట్‌లో ఉండు కూర్చొను పరుండు లేక సంచరించు వసతిని తగ్గించి ఇతరులకు అసౌకర్యము కల్గింపరాదని అధిక సామాను వున్నచో బ్రేక్ వ్యాన్‌లో వేయాలని కోరబడుచున్నారు.

సెంట్రల్ రైల్వే

టెండర్

సికింద్రాబాద్ డివిజన్‌లో, వరంగల్, పెద్దపల్లి స్టేషన్ల ద్వారా కరీంనగర్, జగిత్యాలలకు పార్సిళ్లు మరియు గుడ్స్ ట్రాఫిక్ మాత్రమే బోట్ ఏజన్సీస్ పనికి టెండర్లు 16-8-1968 మధ్యాహ్నం 15-00 గం. వరకు అందజేయునట్లుగా కోరబడుచున్నవి. మరియు టెండర్లు తరువాత వెంటనే తెరువబడును. ప్రతి ఏజన్సీకి విడిగా టెండర్ పంపవలెను. ఈ బోట్ ఏజన్సీల పనికి నిబంధనలు షరతులతోగల టెండర్ ఫారములను చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, న్యూఅడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు బిల్డింగ్ సెంట్రల్ రైల్వే, బొంబాయి వి. టి. నుండి టెండర్ ఫారంకు రు. 2/- (వాపసు యివ్వబడును) చెల్లించి పొందవచ్చును. ధరావతు సైకం రు.200/-

7 వ సంయుక్త వారం!

రేఖా చిత్రాస్:

కోబ్రాగర్ల్

(ఈస్టుమన్ కలర్)

తా: రాగిణి, మహిపాల్, తివారి.

దర్శకత్వం: నానాభాయ్‌భట్.

సంగీతం: ఎస్. ఎన్ త్రిపాఠి.

ప్యాలెస్ - హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

9 వ వారం!

ఫిలిమ్ భారతి:

నర్తకి

దర్శకత్వం: నితిన్ బోస్. సంగీతం: రవి.

తా: సునిల్ దత్, నంద, ఓం ప్రకాష్, ఆగ, ప్రీతిబాల, నానాపాల్సీకర్.

జిమ్ అయిద్

హైదరాబాద్.

ఆటలు: 3-15, 6-30, 9-30

—భూరోమల్స్ విడుదల.

అదనపు శిస్తుచట్టం రద్దుకు రాష్ట్రవ్యాప్తంగా తీవ్రఆందోళన చేయాలి

ప్రజానీకానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ కార్యవర్గం విజ్ఞప్తి

హైదరాబాదు, జులై 29

హైదరాబాదులో శ్రీ బస్వారెడ్డి శంకరయ్య అధ్యక్షతను ఈనెల 26న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ కార్యవర్గ సమావేశం జరిగింది.

సమావేశానికి శ్రీయుతులు కె. గురుస్వామిరెడ్డి, కె. గోవిందరావు, డి. సీతారామయ్య, కె. యల్. నరసింహారావు (శాసన సభ్యులు) శ్రీ బస్వారెడ్డి శంకరయ్య, శ్రీ వాసిరెడ్డి వెంకటపతి శ్రీ వై. వి. కృష్ణారావుగార్లు, ప్రత్యేకాహ్వానితులుగా శ్రీ మహమ్మద్ తహసీల్, శ్రీ సంకు అప్పారావు శ్రీ పి. వేదాచలం హాజరయ్యారు.

ప్రారంభంలో ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు గత సమావేశమునుండి జరిగిన సంఘ కార్యకలాపాలను వివరించారు. ఈ కాలములో అధికపన్నులకు వ్యతిరేకంగా ఆందోళన జరిగిందనీ, దక్షిణ నెల్లూరు జిల్లా రైతు మహాసభ, అనంతపురం, గుంటూరుజిల్లాల రైతు కార్యకర్తల సమావేశాలు, ఖమ్మం జిల్లా రైతు సదస్సు అసిఫాబాదు తాలూకా రైతు మహాసభ, మరికొన్ని తాలూకా జిల్లాల కార్యవర్గ సమావేశాలు జరిగి సంఘ నిర్మాణం, రైతాంగాన్నెదుర్కొంటున్న సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసికోబడినాయనీ, అధిక పన్నులకు వ్యతిరేకంగా మందసాలీపురుపల్లి తాలూకాల్లో అఖిలపక్ష సభలు జరిగాయనీ, తమ నివేదికలో తెలియజేశారు.

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల విధించిన అదనపు పన్నులను, నిర్బంధ పొదుపు పథకానికి వ్యతిరేకంగాను, బ్యాంకులు, విదేశీ వ్యాపారం నూనె పరిశ్రమల జాతీయీకరణ కొరకు జరుగుతున్న ఆందోళనను తీవ్రపర్చాలనీ, మహావిజ్ఞాపనోద్యమాన్ని జయప్రదం చేయాలనీ శ్రీ కృష్ణారావు విజ్ఞప్తిచేశారు.

సంఘ సభ్యత్వం ఆర్థికం, మహాసభను గురించి, రైతాంగాన్నెదుర్కొనే సమస్యలను గురించి చర్చించిన అనంతరం యీ క్రింది తీర్మానాలు ఆమోదించబడినాయి.

అదనపు శిస్తుచట్టాన్ని రద్దుచేయాలి

అదనపు శిస్తుచట్టం ఫలితంగా రైతాంగంపై దాదాపు పదికోట్ల రూపాయల అదనపు భారాన్ని మోపడం జరిగింది.

రైతాంగం యీ పన్నుభారంతో నలిగిపోతున్నారు. ఈ ఏడాది శిస్తులు కొన్ని ప్రాంతాలలో యింతవరకు వసూలు కాలేదంటే రైతాంగము యొక్క ఆర్థికపరిస్థితి విషమంగా వుండడమే అందుకు కారణం. అందువల్ల ప్రభుత్వం యీ అదనపు శిస్తు చట్టాన్ని రద్దుచేయాలని, ప్రస్తుత భూమిశిస్తు విధానాన్ని సమూలముగా మార్చివేసి, ఒక పరిమితికి పైబడిన వ్యవసాయాదాయాలపై వృద్ధి క్రమానుగతంగా పన్ను విధించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోరుతోంది.

అదనపు శిస్తుచట్టం రద్దుకాయి, లోగడచేసిన విధంగానే విస్తృత ప్రాతిపదికపై రాష్ట్రవ్యాపితంగా అన్ని పార్టీలు, పక్షాలు, సంస్థలు పూనుకోవాలని ప్రదేశ్ రైతు సంఘం విజ్ఞప్తి చేస్తోంది.

ఈ చట్టం రద్దుకొరకు, శివాయి జమాబందీలకు బంజరుభూముల సత్వరపంపకం కొరకు ఆందోళనను తీవ్రతరం చేయవలసిందిగాను; రాష్ట్రప్రభుత్వానికి అందజేయడానికి గాను మహజర్లపై సేకరించబడుతున్న సంతకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగాను రైతు కార్యకర్తలను రైతాంగ శ్రేయోభిలాషులను ప్రదేశ్ రైతు సంఘం కోరుతోంది.

మహావిజ్ఞాపనోద్యమాన్ని జయప్రదం చేయాలి

ధరల్లను తగ్గించాలనీ, పన్నులను తగ్గించాలనీ, నిర్బంధ పొదుపు పథకాన్ని, సర్‌చార్జీలను రద్దుచేయాలనీ, బ్యాంకులు, నూనె పరిశ్రమలు, విదేశీ వ్యాపారం జాతీయం చేయాలనీ, లంచగొండితనాన్ని నిర్మూలించాలనీ, ప్రజాస్వామిక అజమాయిషీని ప్రవేశపెట్టాలనీ కోరుతూ కోటి సంతకాలతో పార్లమెంటుకు సమర్పించడానికి భారత కమ్యూనిస్టుపార్టీ అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఇచ్చిన పిలుపును ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం హృదయపూర్వకంగా బలపర్చుతోంది.

ఈ ఉద్యమంలో స్థానిక రైతుకార్యకర్తలంతా గౌరవంతో పని చేస్తున్నందుకు ప్రదేశ్ రైతు సంఘ కార్యవర్గం తన సంతోషాన్ని ప్రకటిస్తోంది. ఈ మహావిజ్ఞాపనోద్యమాన్ని పార్లమెంటు వద్దకు జరుగనున్న యాత్రను జయప్రదం చేయడానికి తీవ్రంగా కృషి చేయవలసిందిగా రైతు కార్యకర్తలందరినీ ప్రదేశ్ రైతు సంఘం ఆదేశిస్తోంది.

పట్టణాలలో వ్యవసాయేతర భూములపై పన్ను

15000 అంతకుపైబడిన జనాభా గలిగిన పట్టణాలలో గృహ నిర్మాణములకు గాను ఉపయోగించబడుతున్న భూములపైన అంతకుతక్కువ జనాభా వున్నా వ్యాపార, పారిశ్రామిక కార్యక్రమాలకుగాను ఉపయోగించబడుతున్న భూములపైన ప్రత్యేక పన్నువిధించడానికి గ్రామ రాష్ట్రప్రభుత్వం ఒక బిల్లును తీసుకువచ్చింది

దీని ప్రకారం 15 వేలనుండి, 50 వేల జనాభా కలిగిన పట్టణాలలో గృహనిర్మాణములకుగాను ఉపయోగించబడుతున్న విస్తీర్ణంపై చ॥ గజానికి 1/2 నయాపైసా వంతున, 50వేల జనాభాకు మించిన పట్టణాలలో చ॥ గజానికి నయాపైసా వంతున భూమి శిస్తు విధించబడుతోంది.

మున్సిపాలిటీలలో యిప్పటికే ఆస్తిపన్ను, వగైరాలు చెల్లించడం జరుగుతోంది. ప్రభుత్వం అదే ఆస్తిపై మరొక పన్నునుకూడ విధించపూనడం అందులోను చిన్న ఆస్తుల వారినికూడ మినహాయించకుండా అందరిపైనా ఒకే విధంగా పన్ను విధించడం ఆస్తి విలువనుబట్టిగాక పరియానుబట్టి విధించడం పూర్తిగా అశాస్త్రీయం, అక్రమం కూడాను.

అందువల్ల యీ బిల్లు స్వరూపాన్ని పూర్తిగా మార్చివేయాలని, పట్టణాలలోని ఆస్తి విలువనుబట్టి పన్ను విధింపు జరగాలని అందునుండి తక్కువ ఆస్తులుగల వారిని మినహాయించాలని ప్రస్తుత బిల్లు రూపంలో చట్టాన్ని చేయడానికి ప్రభుత్వం పూనుకోరాదని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రభుత్వాన్ని కోరుతోంది.

సెటిల్మెంటు లోపాలు

సర్వే సెటిల్మెంటు లోపాలను గురించి చేసిన తీర్మానములో ప్రజాప్రతినిధుల సూచనల మేరకు అదనపు సిబ్బందిని ప్రభుత్వము నియమించినా పని పూర్తి కాకుండా జూన్ 30తోనే ఆ సిబ్బందిని ఎత్తివేసిందనీ, రైతులు దరఖాస్తులు పెట్టుకొనుటకు సమంబరు ఆఖరువరకూ గడువును పొడిగించి, అదనపు సిబ్బందిని అడిగి నియమించి విచారణలు సక్రమముగా జరిపించాలని కోరింది.

అతివృష్టి అనావృష్టుల కారణంగా పంటలు పాడైనందున తక్కావీబాకీల నిర్బంధ వసూళ్ళను నిలిపివేయాలని, బస్సు చార్జీల హెచ్చింపు ప్రతిపాదనను విరమించాలనీ, ఎస్టేట్లు గాకుండా మిగిలి ఉన్న అన్నిరకాల ఇనాం గ్రామాలు, మజరాగ్రామాలు ఎస్టేట్లుగా మారునట్లు ఎస్టేట్స్‌ల్యాండ్ చట్టము సెక్షన్ 3 క్లాజ్ 2 (డి) ని సవరించవలసినదిగాను రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ మరికొన్ని తీర్మానాలు గావించబడినాయి.

సంఘ సభ్యత్వాన్ని డిసెంబరు ఆఖరు వరకు చేర్పించి 1964 జనవరి ఆఖరులోగా తాలూకా, జిల్లా మహాసభలు జరపాలనీ, ఫిబ్రవరిలో ప్రదేశ్ రైతు మహాసభను జరపాలని కార్యవర్గము తీర్మానించింది.

ప్రదేశ్ రైతుమహాసభ ఎక్కడ జరపవలసింది, వివిధ జిల్లారైతు సంఘాధ్యులతో సంప్రతించి నిర్ణయించడానికి ప్రధాన కార్యదర్శికి అధికార మిస్తూ తీర్మానించబడింది.

పాక్ మంత్రి భూటో "అరణ్య రోదనం"

న్యూఢిల్లీ, జులై 28

భారతదేశానికి పాశ్చాత్య దేశాలు చేసే ఆయుధ సహాయానికి వ్యతిరేకముగా పాకిస్తాన విదేశాంగ మంత్రి శ్రీ భూటో ఇటీవల చేసిన ప్రకటన "అరణ్య రోదనం" వంటిదని నేపాలీ దిన పత్రిక "సమాజ్" వర్ణించింది.

పాకిస్తాన్ విదేశాల నుంచి ఆయుధ సహాయం పొందేటప్పుడు ఆసియాలో శాంతికి ముప్పు కలుగుతుందని శ్రీ భూటో ఎట్టి భయాందోళనను వ్యక్తపరచలేదనీ, కాని యిప్పుడు భారతదేశం అట్టి సహాయమే పొందుతూవుంటే, ఆసియాలో శాంతికి ముప్పు వస్తుందని ఆందోళన వ్యక్తపరచడము వింతగావుందనీ, భారతదేశానికి పాశ్చాత్య దేశాలుచేసే ఆయుధ సహాయంవల్ల పొరుగు దేశాలను ప్రమాదమేర్పడితే, పాకిస్తాన్ సహాయం పొందినప్పుడు కూడా పాకిస్తాన్‌కు పొరుగున వున్న దేశాలకు కూడా అట్టి భయమే కలిగిందనీ, ఆ దేశాలు యీకా పాకిస్తానును చూసి భయపడుతున్నాయనీ అందువల్ల పాకిస్తాన్ విదేశాంగ మంత్రి వాదంలో పసలేకుండా పోయిందనీ ఆ పత్రిక వ్రాసింది.

నిర్యుద్ధ సంధి చేసుకోవాలన్న భారతదేశ ప్రకటనను గురించి ప్రస్తావిస్తూ ఆ పత్రిక యిలా వ్రాసింది:

"ఒకవైపున ఉత్తర అట్లాంటిక్ కూటమి దేశాలకూ, వార్సా సంధి దేశాలకూ మధ్య నిర్యుద్ధ సంధిని గురించి సంభాషణలు జరుగుతూవుంటే భారతదేశంతో అట్టి ఒప్పందం చేసుకునేందుకు పాకిస్తాన్ నిరాకరిస్తోంది.

ఆంధ్రభాషా సంస్కృతిపై దండయాత్ర

బళ్ళారి, జులై 28

రాష్ట్రేతరాంధ్ర మహాసభ వ్యవస్థాపకులు శ్రీయుతులు టి. నారాయణరెడ్డి, బి. సదానందమూర్తి ఇలా వ్రాస్తున్నారు:

బళ్ళారి పట్టణంలోని మొత్తం జనాభా 85 వేలలో తెలుగువారు 35 వేలు, కన్నడం మాట్లాడేవారు 20 వేలు, మహమ్మదీయులు 20 వేలు, 10 వేలు తరితరులు ఉన్నారు. మైసూరు రాష్ట్రములో బళ్ళారిని కలుపునపుడు 4 ఉన్నత పాఠశాలలోను ప్రతి తరగతికి 3, 4 సెక్షన్లుండేవి. నేడో ప్రతి క్లాసుకు ఒకే ఒక సెక్షన్‌గా దిగజారిపోయింది. పురపాలక సంఘం వారు నడిపే ఉన్నత పాఠశాలలో మాత్రం అన్ని సెక్షన్లూ ఉన్నవి.

కన్నడ భాషను అందరూ నేర్చుకొనే తీరాలని బలవంతం చేస్తున్నారు. ఇకముందు తెలుగు పరీక్షలుండవని హెచ్చరిస్తున్నారు. ఇది న్యాయసూత్ర విరుద్ధం, ఉపాధ్యాయులను అన్ని తెలుగు తరగతులకు వేయక పుస్తకములకొరతను సృష్టిస్తూ నానా యిబ్బందులు కలిగిస్తున్నారు. ఈ ప్రాంతంలోని ప్రజలంతా కన్నడం మాట్లాడగలరు. కన్నడ భాషను అందరూనేర్చుకోవాలి అని అనడం ప్రభుత్వ అధికారాన్ని దుర్వినియోగపరచడమే కాగలదు.

ఆంధ్రరాష్ట్రంలో 3వ ఫారంకు పెట్టిన తెలుగు పాఠ్య పుస్తకాలను ఈ ప్రాంతంలో 2వ ఫారంకు పెట్టినికాకు కలిగిస్తున్నారు. ఇది తెలుగు భాషా సంస్కృతులపై దండయాత్రయే కాగలదు. ఇకపోతే బళ్ళారి పట్టణంలో కన్నడం మాట్లాడే వారికంటే తెలుగు మాట్లాడేవారే యెక్కువగా వున్నా ప్రభుత్వ కార్యాలయాల బోర్డులన్నింటిని, ఆంగ్ల, కన్నడ భాషలలోనే ఉంచి తెలుగులో ఉన్న వాటిని తీసివేయించినారు.

దక్షిణ రాష్ట్రంలోని నలుగురు ముఖ్యమంత్రులు జోనల్ కౌన్సిల్‌లో సమ్మతించిన అల్ప సంఖ్యాకుల సౌకర్యములకు విరుద్ధము. బళ్ళారి ప్రాంతం ద్విభాషా ప్రాంతం కాబట్టి తెలుగు ప్రభుత్వోద్యోగులే కన్నడ పరీక్షలు ప్యాసు కావాలనడం అమానుషం కాగలదు. కన్నడ ఉద్యోగులు కూడా తెలుగు భాషా పరీక్షలు ప్యాసు కావాలి అని శాసించడం న్యాయం కాగలదు.

ఏక లిపి కలిగియున్న ఆంధ్ర, కన్నడ భాషాభిమానులు సఖ్యముతో కృషి చేయుటకు మాని కన్నడులూ వారి ప్రభుత్వమూ ఆంధ్రభాషపై రాడిచేయడం అనుచితమైన నిశ్చయమని కన్నడులు గ్రహించాలి.

ఆ మధ్య అరవ విద్యార్థులు అనంతపురంలో విద్యా విషయమై పడుచున్న యిక్కట్టులను ఆంధ్ర-మైసూరు ముఖ్యమంత్రులు తొలగించినట్లే నేడు కూడా బళ్ళారి ప్రాంతపు ఆంధ్ర విద్యార్థులకు ఆంధ్ర రాష్ట్రములోని సిలబస్‌నే అనుసరించేటట్లే చూడాలి.

అట్లు ఆంధ్ర రాష్ట్రములోనున్న సిలబస్‌ను అనుసరించడంవల్ల పుస్తకముల కొరత తీరిపోగలదు. కాన నీలం సంజీవరెడ్డిగారి ప్రభుత్వము బళ్ళారి ప్రాంతపు ఆంధ్రుల యిబ్బందులను తొలగించుటకయి పట్టుదలతో పని చేయగలదని ఆశించుచూ ఆంధ్ర-మైసూరు ముఖ్యమంత్రులు కనబరచుచున్న వారి మైత్రిని ధ్రువపరచగలరని నమ్ముచున్నాము.

సుల్తాన్ షాహీలోని జగదంబా మందిరం కమిటీ ఎన్నికలు

హైదరాబాదు, జులై 28

అశోక్ గ్రౌండులో శ్రీ జె. రాయులు పటేల్ అధ్యక్షతన ఒకసభ జరిగింది. సభలో శ్రీ పి. కాశీరాం ఉపన్యసిస్తూ బస్తీవారు మరియు యువకులు ఇక్కడి మందిరము ఉన్నతికయి శ్రమదానము చేయాలని కోరినారు. సభలో బస్తీ జగదంబా మందిరం కమిటీ ఎన్నికలు జరిగినవి.

అధ్యక్షుడు శ్రీ జె. రాయులు పటేల్, ఉపాధ్యక్షుడు శ్రీ పి. కాశీరాం, కార్యదర్శి శ్రీ పి. శ్యాంరావు, కోశాధికారి శ్రీ యన్. బాలరాం.

శారీరిక, మానసిక తత్వాలను బట్టి ఉద్యోగాలు

మాస్కో, జులై 28

ఎవరుచేసే ఉద్యోగం వారి శారీరిక, మానసిక తత్వానికి తగినట్లుగా వుందా లేదా అని తెలుసుకోడానికి సోవియట్ మనస్తత్వ శాస్త్రపరిశోధక సంస్థకు చెందిన శాస్త్రజ్ఞుల బృందం ఒకటి ప్రయోగాలు చేస్తోంది.

అందుకోసం విద్యుదుత్పత్తి కేంద్రాలలో కీలకస్థానాలలో పనిచేసే 40 మంది ఇంజనీర్లను వారు ఎంచుకున్నారు. వీరినెందుకు ఎంచుకున్నారంటే, ఆ ఉద్యోగాలలో వుండే పని చిన్న పొరపాటుచేసినా చాలా నష్టం వాటిల్లుతుంది. అందుచేత అటువంటివారి శారీరిక, మానసిక తత్వాలను పరిశీలించడం అవసరం. మొదట వారు పనిచేసే విద్యుత్ కేంద్రాలలో వున్న వాస్తవిక పరిస్థితులను పరిశీలించారు. వుత్పత్తి ప్రమాద హెచ్చరికలనుచేసి వారిప్రవర్తన ఎలావుంటుందో పరిశీలించారు.

తరువాత, సాంకేతిక పరికరాల సహాయంతో, వారిశరీరంలోని నరాలు పనిచేసే విధానాన్ని తెలుసుకోడానికి ప్రయత్నించారు. ఎన్‌సెఫలోగ్రాఫ్ మీద వారి మెదడులో కలిగే సంచలనాన్ని రికార్డు చేశారు. దాని వలన, ఉద్రేకంగాని, ఆందోళనగాని పొందినప్పుడు కలిగే సంచలన విధానము, దానిని తట్టుకోడానికి మనస్సు చేసే ప్రయత్నంలో జరిగే మార్పులు, సరిహద్దులో వున్నయాలేదా అనేది తెలుస్తుంది. అంతేగాక, ఉద్వేగం కలిగిన సమయంలో మనస్సు దారితప్పే లక్షణాలు ఏమైనా వున్నాయా లేదా అనేది కూడా ఆయంత్రం రికార్డుచేసే గ్రాఫ్ తెల్పుతుంది.

శబ్దము, వెల్తురువారిపై ఎటువంటి ప్రభావాలు కలిగిస్తాయో కూడా తెలుసుకోడానికి ప్రయోగాలుచేశారు. కొంత మంది పెద్ద వెలుగును చూస్తున్నప్పుడు సరిగా వినలేరు. కొందరిలో మార్పేమీ వుండదు. మరి కొందరి కన్నుకు ఆ శబ్దం పెద్దదిగా వినిపిస్తుంది. అదుకని మొదట, మాదూలుగా వారి శబ్దగ్రహణశక్తి ఎంతో పరీక్షించారు. తరువాత, శబ్దముతో పాటు ఒక కాంతిమంతమైన ఎలక్ట్రికు దీపాన్ని వారి కళ్ళముందు ఆకస్మికముగా వెలిగేటట్లుచేసి, ఆసమయంలో వారి శబ్దగ్రహణ శక్తి ఎలావుందో పరిశీలించారు.

పైపరీక్షల తరువాత, వారి నరాల పటుత్వం ఎలావుందో, విద్యుత్ పరికరాల ద్వారా పరీక్షించారు. ఇంత వరకు మనిషిలోని నరాల లక్షణాలు ఇదమిత్థమని చెప్పగల్గిన ప్రమాణాలేవీ లేవు. ఎందుచేత నంటే మనిషిలోని నరాలు పనిచేసే విధానాన్ని నిరంతరం మారుతూవుంటాయి. ఒక మనిషి మీద ఈరోజు చేసిన ప్రయోగాలనే రేపు అతడు ఒకకప్పు స్ట్రాంగ్ కాఫీ తాగిన తరువాతగాని, నిద్ర సరిగా లేకపోయినప్పుడుగాని చేసిచూస్తే ఫలితాలు వేరుగా వుంటాయి.

ఇలాంటి పరీక్షలన్నీ జరిపి, వాటి నుంచి, మనిషి యొక్క మానసిన, శారీరిక తత్వాలకు ఒక దామాషా ప్రమాణం నిర్ణయించడానికి సోవియట్ శాస్త్రజ్ఞులు ప్రయత్నిస్తున్నారు. ఈ పరిశోధనలు విజయవంతమైతే ఏ మనిషికి ఎటువంటి ఉద్యోగం తగివుంటుందో నిర్ణయించవచ్చు.



హైదరాబాద్-ఎ

మంగళవారం జులై 30

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 హిందూస్తానీ సంగీత శిక్షణ, 7-30 సుగం సంగీత, 7 45 శాస్త్రీయ సంగీత్, 8-00 ఆం-వా, 8-15 విజయవాడవలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు విజ్ఞానయాత్ర : సింగరేణి, హిందీ పాఠము, 12-10 పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి, 1-30 వాద్యగోష్ఠి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాదు బి వలె 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాదు బి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 3-05 ప్రాంతీయ వార్తలు, 6-20 సుగం సంగీత్, 6-30 నగరవాణి, 7-00 తె-వా, 7-15 కన్నడ ప్రోతలకు, 7-30 హైదరాబాదు బి వలె, 7-45 రేడియో వార్తావాహిని, 8-00 శ్రోతలు కోరినపాటలు, 9-30 వి. బి. కనకదుర్గ : వయొలిన్, 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 శంఖధ్వని, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 గాత్ర కదంబ, 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, 2-30 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె. 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్య సందిని, 7-45 హైద్రాబాదు ఎ వలె, 9-15 భారత్-చైనా భూతం, 9-25 విరామ సంగీతం, 9-30 హైద్రాబాదు ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 దేశభక్తి గీతాలు 7-30 జేగం అఖ్తార్ : 8-00 ఆం-వా, 8-15 దేశభక్తిగేయాలు, 8-30 సత్యవతి లక్ష్మీనారాయణ : వయొలిన్, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 లలిత సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి, 1-30 లలిత సంగీతం 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్య సందిని, సాహిత్య కార్యక్రమం, "అమ్మ" కథానిక రచన ; డా. జి. వి. కృష్ణారావు 7-45 రేడియోవార్తావాహిని, 8-00 పాంచజన్యం రూపకము, 8-30 కల్పలత - శ్రోతలు కోరిన పాటలు, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 భారత్ - చైనా భూతం, 9-30 శంఖధ్వని, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి జనగణమన.

రాష్ట్ర మంత్రుల ప్రయాణ ఖర్చులు

అసెంబ్లీలో ముఖ్య మంత్రి వివరణ

హైద్రాబాద్, జులై 28

దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడ్డట్లు ప్రకటించిన తర్వాత 1962అక్టోబరు నుంచి 1963 జనవరి 26వ తేదీ వరకు రాష్ట్రమంత్రుల ప్రయాణాల నిమిత్తం మొత్తం రూ. 36,117-27 న. పైసలు వ్యయమయ్యాయని నిన్న అసెంబ్లీలో ముఖ్య మంత్రి వెల్లడిస్తూ మంత్రుల ప్రయాణఖర్చుల వివరాలను తెలియజేశారు. ప్రయాణాల నిమిత్తం ముఖ్యమంత్రికి రూ.4,354-44న. పైసలు, రెవెన్యూ మంత్రికి రూ. 2,466-58, ఆర్థిక మంత్రికి రూ. 1,221-40 న. పైసలు, ప్రణాళికల మంత్రికి రూ. 3903-30 నయాపైసలు, విద్యా మంత్రికి రూ. 1,711లు, నీటి వనరులు విద్యుచ్ఛక్తి శాఖల మంత్రికి రూ. 3,164-68 న. పైసలు, భవనాలు, కమ్యూనికేషన్లు మంత్రికి, రూ. 1,569లు, ఆరోగ్య వైద్య శాఖల మంత్రికి రూ. 2,874-64 న. పైసలు, లఘుపరిశ్రమల మంత్రికి రూ. 1812-16 న. పైసలు, ఆబ్కారీ మద్యనిషేధ శాఖల మంత్రికి రూ. 2160-89 న. పైసలు, న్యాయ సమాచారశాఖల మంత్రికి రూ.2831-48 న. పైసలు, మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రికి రూ. 2,039-5 న. పైసలు, ధర్మాదాయాల మంత్రికి రూ. 1,812లు, వ్యవసాయ శాఖ మంత్రికి రూ. 2,678-65 న పైసలు, కార్మిక రవాణా శాఖల మంత్రికి రూ. 1,518లు ఖర్చు అయ్యాయని ముఖ్యమంత్రి తెలిపారు.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

కాంట్రాక్టుల వారి [illegible] పరకు నిర్దిష్టఫారములలో [illegible]

1. రిపేర్లు నిర్వహణ [illegible] కొత్తపనులు రు. [illegible]
2. ఐటమ్ ఒక్కంటికితదవగా రు. [illegible] మించకుండా సామ[illegible] చేయుట.

[illegible]

1. లాలాగూడా నుండి కాచిగూడాకు సికింద్రాబాద్ (బిల్డింగు) మినహాయించి.	రు. 6,00,000/-	రు. 15,000/-	రు. 51,000/-	రు. 1,800/-
2. సికింద్రాబాద్ నుండి హైద్రాబాద్ (బి జి.)	రు. 3,00,000/-	రు. 7,500/-	రు. 35,000/-	రు. 700/-

సికింద్రాబాద్ సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్ సికింద్రాబాద్ నుండి 20-8-1968 తేదీ పగలు ఒంటి గంటవరకూ ఒప్పందపు కాంట్రాక్టు రు. 2 విలువగల టెండరు ఫారములు మరియు ఈ కాంట్రాక్టులకు సంబంధించిన మిగతా వివరముల పొందవచ్చును.

12 వ సంయుక్త వారం!

టానీవాకర్ సమర్పించు:

కౌన్ అప్నా కౌన్ పరాయ

దర్శకత్వం: నిరంజన్. సంగీతం: రవి. లిరిక్స్: షకీల్ బదయుని.

తా: వహీదా రెహమాన్, జాసీ వాకర్, విజయకుమార్, నిరూపరాయ్, షమ్మి, సౌదాగర్ సింగ్.

లిబర్టీ ప్రకాష్ మనోహర్

హైద్రాబాద

వ్యవసాయ యంత్రాలు, పనిముట్ల ఉత్పత్తి

ప్రత్యేక సంస్థ నియామకం

న్యూఢిల్లీ, జులై 28

వ్యవసాయ యంత్రాలు, పనిముట్ల ఉత్పత్తిని పరిశీలించి వాటి దిగుమతి విషయంలో ప్రభుత్వానికి సలహా ఇచ్చేందుకు భారత ప్రభుత్వం ఒక ప్రత్యేక సంస్థను నెలకొల్పింది.

రైతులు, వ్యవసాయ పరికరాల ఉత్పత్తిదార్ల యొక్క ప్రతినిధులూ, కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ, ఉక్కు-భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ అంతర్జాతీయ వ్యాపారశాఖ, రైల్వేలు, సమాజ వికాస మంత్రిత్వ శాఖలు, ఆర్థిక, రక్షణ వ్యవహారాల సమన్వయ మంత్రిత్వశాఖ, ప్రభుత్వ వాణిజ్య సంస్థ ప్రతినిధులూ, రాష్ట్రాలకు చెందిన ఐదుగురు వ్యవసాయ ఇంజినీర్లు యిందులో సభ్యులుగా వుంటారు. కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ తాలూకు వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఈ సంస్థకు అధ్యక్షులు.

ట్రాక్టర్లు, విద్యుచ్ఛక్తి నాగళ్ళు, పరికరాలు, మొక్కల రక్షణ పరికరాలు, అడవులలో వుపయోగించే పనిముట్లు మొదలైనవాటి ఉత్పత్తి, బాగుసేత, సంరక్షణ కార్యక్రమాలను ఈ సంస్థ సమీక్షించి దిగుమతి అవసరాలను గురించి కేంద్ర ప్రభుత్వానికి సలహాలిస్తుంది.

మేలురకం వ్యవసాయ పనిముట్లు సరసమైన ధరలకు సమంగా లభించేందుకు చర్యలు సూచిస్తుంది.

—....

ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకం నిర్వహణ

త్రైపాక్షిక సంఘం తొలిసమావేశంలో సమీక్ష

న్యూఢిల్లీ, జులై 28

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం నిర్వహణను సమీక్షించేందుకు భారత ప్రభుత్వం నియమించిన త్రైపాక్షిక సంఘం తొలి సమావేశం ఈనెల 29వ తేదీ ఆదివారమునాడు న్యూఢిల్లీలో జరుగుతుంది.

కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన, పర్యాటకాశాఖ ఉపమంత్రి, శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఈ సంఘంలో సభ్యులు వీరు: శ్రీ ఎస్. భక్తవత్సలం, మద్రాసు ప్రభుత్వ కార్మికశాఖా మంత్రి శ్రీ పి. కె. గుహా, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ కార్మిక, ఆరోగ్యశాఖ స్టేటు మంత్రి, శ్రీ ఎమ్. డి. చౌదరి మహారాష్ట్ర ప్రభుత్వ ప్రజారోగ్యశాఖ మంత్రి శ్రీ సి. వి. పురానిక్, శ్రీ చరణ్‌రామ్, శ్రీ ఆర్. కె. పారిఖ్, యజమానుల సంస్థల ప్రతినిధులు, శ్రీ జి. రామానుజం, శ్రీ జె. వి. చిట్నీస్, శ్రీ బాగారాం తూల్పూర్, కార్మిక సంఘాల ప్రతినిధులు.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం మరింత సంతృప్తికరంగా నిర్వహించబడేందుకు ఉద్యోగుల ప్రభుత్వ భీమా కార్పొరేషన్ వ్యవస్థలో చేయదగు మార్పులను యీ సంఘం సిఫార్సు చేస్తుంది.

1962 అక్టోబరులో జరిగిన కార్మిక విషయాల స్థాయీ సంఘం సమావేశం సిఫార్సుపై త్రైపాక్షిక సంఘం నియమించబడింది.

1948వ సంవత్సరపు ఉద్యోగుల ప్రభుత్వ భీమా చట్టంక్రింద నెలకొల్పబడిన కార్పొరేషన్ ప్రస్తుతం యీపథకాన్ని నిర్వహిస్తోంది. ఇందులో కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, పార్లమెంటు, యజమానుల సంస్థలు, కార్మిక సంఘాలూ, వైద్య సంఘాలు వీటి ప్రతినిధులున్నారు.

మద్రాసు, కేరళ రాష్ట్రాలలో కొన్ని ప్రాంతాలలో తప్ప తక్కిన అన్నిరాష్ట్రాలలోనూ యీ పథకం క్రింద వైద్య సౌకర్యాలను భీమా చేసుకొన్న కార్మికుల కుటుంబాలకు కూడా వర్తింప చేశారు.

....—

ఏ. ఐ. ఎన్. పరీక్షలకు వెళ్లేహరిజనఆదిమవాస అభ్యర్థులకు శిక్షణ

న్యూఢిల్లీ, జులై 28

ఇండియన్ అడ్మినిస్ట్రేటివు సర్వీసు, ఇండియన్ పోలీసుసర్వీసు, ఇతర కేంద్ర సర్వీసుల సమష్టిపోటీపరీక్షకు వెళ్ళగోరు షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు పరీక్షలకు పూర్వపు శిక్షణ ఇవ్వడానికి భారత ప్రభుత్వము బెంగుళూరులో ఒకటి అలహాబాదులో ఒకటి మొత్తము రెండు శిక్షణ కేంద్రాలను నిర్వహిస్తున్నది. ఆ కేంద్రములలోని శిక్షణార్థులకు భోజన వసతులు, బోధన ఉచితము.

బెంగుళూరులోని శిక్షణ కేంద్రములో 1964వ సంవత్సరములో నిర్వహించే పోటీ పరీక్షకు తయారు చేయడానికి త్వరలోనే అభ్యర్థులను చేర్చుకుంటారు. దరఖాస్తుల గడువు తేది ఆగస్టు 15, 1968.

ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారాలు కావల్సినవారు 25నయాపైసల బిళ్ళ, స్వంత చిరునామాగల కవరు జతచేసి ప్రిన్సిపాల్, సెంటల్ కాలేజి, బెంగుళూరుకు పంపాలి. పై విషయాలు కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ నేడు జారీచేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలియ చేయబడింది.

కాల్పుల అభ్యాసం: మేడ్చల్ తాలూకా ప్రజలకు హెచ్చరిక

హైదరాబాద్, జులై 28

భారత సైన్యానికి చెందిన ఒకానొక రెజిమెంటు, మేడ్చెల్ తాలూకాకు చెందిన షామీర్‌పేట రేంజీలలో ఆగస్టు 2 నతుపాకీకాల్పుల అభ్యాసము చేస్తుంది. ఈ కాల్పుల అభ్యాసం జరిగే సమయంలో మనుషులుగాని, పశువులుగాని ఈ ప్రమాదస్థలంలో ఉండుటగాని, లేదా ప్రవేశించుటగాని చేయరాదు. సైనికాధికారులు ఉపయోగించిన వస్తువులను ఎవ్వరూ ముట్టుకోవడంగాని, వాడడంగానిచేయకూడదు. పేలని తూటాలు కనిపించినప్పుడు వాటిని ముట్టుకోగూడదు. వాటిదగ్గరకు పోకూడదు. అటువంటి పేలని తూటాలు కనిపించినప్పుడు వారు యీ విషయాన్ని వెంటనే గ్రామఅధికారులకు తెలియజేస్తే వారు వారికి సంబంధించిన పోలీసుస్టేషనుకు తెలియజేస్తారు.

పేలని తూటాలు చాలా ప్రమాదకరమైనవి. ఆ తూటాలను ఏమాత్రం కదిపినా ప్రాణాపాయం కలుగవచ్చు.

ఈ విధమైన అభ్యాసాలవల్ల ఎవరికైనా లేక ఎవరి ఆస్తులకైనా ఏ విధమైన నష్టం సంభవించినా, అట్టివారు తమకు సంబంధించిన నష్టానికి ప్రతిఫలాన్నికోరుకూ రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు పెట్టుకుంటే రెవిన్యూ అధికారులు వాటిని ఆ ప్రాంతములో కాల్పుల అభ్యాసములో పాల్గొన్న సైనికాధికారులకు పంపిస్తారు అటువంటి దరఖాస్తులను, నష్టం సంభవించిన వారంరోజులులోగా అందజేయవలసి వుంటుంది. ఆ పైన అందజేయబడే దరఖాస్తులు పరిశీలించబడవు.

సరిహద్దు గ్రామాలు: 1. ఉప్పరపల్లి, 2. బొమ్మరాసపేట, 3. పొన్నాల్ 4. శేఖవపూర్, 5. అంకిరెడ్డిపల్లి, 6. గండినరసంపల్లి.

——

4వ ప్రణాళికాకాలంలో సాధారణ విద్య

న్యూఢిల్లీ, జులై 28

చతుర్థ పంచవర్ష ప్రణాళికా కాలములో సాధారణ విద్యావ్యాప్తి నిమిత్తము వివిధ కార్యక్రమాలు తాలూకు విపరాలు రూపొందించేందుకుగాను కేంద్ర విద్యామంత్రిత్వశాఖ 28 మంది సభ్యులతో ఒక నిర్వహణ బృందాన్ని ఏర్పాటు చేసింది. కేంద్ర ప్రభుత్వ విద్యాసలహాదారు శ్రీ పి. ఎన్. కిర్పాల్ ఈ బృందానికి అధ్యక్షులుగా నియమితులయ్యారు.

ఈ నిర్వహణ బృందము తృతీయ ప్రణాళికా కాలములో ఇదునిమిత్తం ప్రారంభించిన వివిధ కార్యక్రమాల, పథకాల మూలముగా సాధించిన అభివృద్ధిని కమిటించి ప్రస్తుత పోకడలు, అందిన ఇతర సమాచారము దృష్ట్యా తృతీయ ప్రణాళిక అంతానికి సాధించగల అభివృద్ధిని అంచనాకట్టి, చతుర్థ పంచవర్ష ప్రణాళికలలో వివిధ కార్యక్రమాలు ప్రారంభించే నిమిత్తం పథకాలను రూపొందిస్తుంది.

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ సహాయ సలహాదారు కుమారి కె. నాయర్ ఈ నిర్వహణ బృందము కార్యదర్శిగా పనిచేస్తారు.

....—

పీడిత ప్రజలపై కర్మసిద్ధాంత ప్రభావం

ప్రజా దృక్పథంలో మార్పు రావాలని ప్రధాని ఉద్బోధ

హైదరాబాదు, జులై 28

ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో భారతీయ వేదాంతంలోని కర్మసిద్ధాంతాన్ని పేర్కొంటూ "పూర్వజన్మలో పాపాలు చేసినవారు మన దేశంలోనే యెందుకు జన్మిస్తున్నారన్న విషయం తమకు ఆశ్చర్యం కలిగిస్తున్నదన్నారు.

భారతీయులలో ఉన్న పెచ్చు తగ్గుల వ్యత్యాసాలను ప్రస్తావించి పూర్వజన్మలో పాపాలు చేసినవారు ఈ జన్మలో దానికి ప్రాయశ్చిత్తంగా బాధలు పడాలన్న కర్మసిద్ధాంతప్రభావం పీడిత ప్రజానీకంపై బాగా పని చేస్తున్నట్లు తోస్తున్నదన్నారాయన.

ప్రజల దృక్పథంలో ఒక వినూత్న పరిణామం తీసుకురావాలనిన అవసరమున్నదన్న అభిప్రాయాన్ని ప్రధాన వ్యక్తం చేశారు.

——....

స్వాతంత్ర్య దిన విన్యాసం

హైద్రాబాదు, జులై 28

సికిందరాబాదు పెరేడు గ్రౌండులో ఆగస్టు 15న ఉదయం 9 గంటలకు స్వాతంత్ర్య దిన సమష్టి విన్యాసము జరుగుతుంది. ఈ విన్యాసంలో సైన్యం వైమానిక దళం, ఎన్. సి. సి., పౌర సిపాయి దళం, అగ్నినిర్వాపక దళము వారు పాల్గొంటారు.

చైనా-ఇండియా సరిహద్దు సమస్య

కొలంబో ప్రతిపాదనల పట్ల ఇండియా-చైనా వైఖరి

ప్రశ్న: కొలంబో ప్రతిపాదనలపట్ల ఇండియా వైఖరిఏమిటి? చైనా ప్రదర్శించిన వైఖరి ఎలా ఉంది?

సమాధానం; కొలంబో రాజ్యాలు వివరించిన విధంగా కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా యథాతథముగా ఇండియా ఆమోదించడం జరిగింది. ఈ ప్రతిపాదనలను ఇండియా ఆమోదించినట్లు 1968 జనవరి 27 వ తేదీన సింహళ ప్రధానమంత్రికి తెలియ చేయబడింది.

ఇక చైనా విషయం-

ఈ ప్రతిపాదనలకు సంబంధించి చైనా తనవాదం తరచు మారుస్తూ వచ్చింది. మొదటిలో కొలంబోలో ఆరు అలీన రాజ్యాల సమావేశం కావడము పట్ల యెంతో ఉబలాటం ప్రదర్శించింది. కేవలం ఉబలాట పడడమే కాదు. తాము ప్రకటించిన "సబబైన" యుద్ధ విరమణ ప్రతిపాదనలను జాగ్రత్తగా పరిశీలించడానికి వ్యవధిలేకుండా చేసి ఆమోద ముద్ర వేయించడానికి వీలుగా చైనా యుద్ధవిరమణ ప్రకటించిన ఎనిమిది రోజులకు డిసెంబరు 1 వ తేదీన ఈ సమావేశం ఏర్పాటు కావాలని చైనా తొందరపెట్టింది. కాని ఈ విషయంలో చైనా ప్రయత్నం విఫలమయింది. ఈ సమావేశం 1962 డిసెంబరు 10 వ తేదీన జరిగింది.

అటు తర్వాత జనవరి మొదటివారములో శ్రీమతి బండారు నాయకే, డా॥ సుబాండ్రియో, ఇండోనీషియా పెకింగ్ సందర్శించారు. వారితో జరిగిన చర్చల అనంతరం ఒక సంయుక్త ప్రకటనలో చైనా కొలంబో ప్రతిపాదనలపట్ల "పూర్తి సుముఖత" ప్రదర్శించిందని తెలియ చేయబడింది.

అయితే శ్రీమతి బండారునాయకే పెకింగ్ నుంచి బయలుదేరిన 10రోజుల లోనే ఈ ప్రతిపాదనలను పూర్తిగా యథాతథంగా ఇండియా ఆమోదించగలదని తెలిసిన మరుక్షణంలో చైనా వారి ధోరణి మారింది. చైనా ఉప ప్రధాన మంత్రి జనవరి 21వ తేదీన చైనా-ఇండియాల మధ్య చర్చలు పునః ప్రారంభంకావడానికి "ప్రారంభ ప్రాతిపదికగా" ఈ ప్రతిపాదనలను చైనా ప్రభుత్వ సిద్ధాంత రీత్యా" ఆమోదించిందనీ, ఈ ప్రతిపాదనను వ్యాఖ్యానించడంలో "కొన్ని అంశాలలో అభిప్రాయభేదం ఉండనే" ఉన్నదనీ అన్నారు. ఈ వ్యాఖ్యానాల ఆంతర్యం అటు తర్వాత బయట పడింది.

వీరి వ్యాఖ్యానాలు కొలంబో ప్రతిపాదనలలో ప్రధాన భాగాలకు సంబంధించి చేసినవే. భారత దేశంపై తమ ఇటీవలి దురాక్రమణ మూలముగా లభించిన ప్రాంతాలను శాశ్వతముగా కాజేయ డానికి వీలుగా ప్రతిపాదనలను మార్చి మసిపూసి మారేడుకాయ చెయ్యడానికే చైనా ప్రయత్నించినదనీ వీటి మూలముగా విదితం అయింది.

జనవరి 28 వ తేదీ నాటి పీపుల్స్ డెయిలీ పత్రిక కొలంబో ప్రతిపాదనలలో కొన్ని అంశాలు సందిగ్ధంగానూ అసందర్భంగానూ ఉన్నాయని వాపినది. ఫిబ్రవరి 17 వ తేదీన స్వీడన్ రేడియో ప్రసారసంస్థ విలేఖరితో జరిగిన టెలివిజన్ ఇంటర్ వ్యూలో మార్షల్ చెన్ యీ ఇండియా-చైనాలకు అందచేయబడిన కొలంబో ప్రతిపాదనలపై వివరణలలో "గొప్పవైరుధ్యము" ఉన్నదనీ, ఇది ఏమైనప్పటికీ వీటిని కొలంబో ప్రతిపాదనలలో ఒక భాగంగా పరిగణించడానికి వీలులేదనీ, అన్నారు. ఆయన నిర్మొహమాటంగా కొలంబో ప్రతిపాదనలలో విరుద్ధాశాలు. వాదానికి నిలువని అసంబద్ధ విషయాలు ఉన్నాయని వీటిని యథాతథంగా పూర్తిగా చైనావిధిగాఆమోదించవలసిన అవసరం లేదనీ ప్రకటించాడు.

మార్షల్ చెన్ యీ తమ ప్రకటనతో సింహళ ప్రధానమంత్రి కొలంబో సమావేశంలో పాల్గొన్న ఆమె సహచరులు కలిసి ఈ ప్రతిపాదనలకు రెండు రకాల వివరణలు తయారుచేసి, ఒకటి చైనాకు, మరొకటి ఇండియాకుపంపారని నిందారోపణకు దిగారు,

ఇక్కడ న్యూఢిల్లీలోనూ అక్కడ పెకింగ్‌లోనూ జరిగిన చర్చలలో శ్రీమతి బండారు నాయకే వెంటఉన్న సింహళ ప్రధాన మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఫెలిక్స్ ఆర్. డియాస్ బండారు నాయకే సింహళ దేశ పార్లమెంటులో ఏప్రిల్ 5వ తేదీన ఇలా రెండు రకాల వివరణలు పంపాడనడం కేవలం తప్పని ఖండించడం జరిగింది.

ఈ లోపల 1968 మార్చి 1వ తేదీన పశ్చిమ రంగంలో నిసైన్యీకం కావలసి ఉన్న ప్రాంతంలో ఆరు తనిఖీ కేంద్రాలతో సహా చైనా- ఇండియా సరిహద్దు వెంట వివిధ ప్రదేశాలలో 26 తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చెయ్యబడ్డాయని చైనా ప్రభుత్వం 1968 మార్చి 1వ తేదీన ప్రకటించింది.

పశ్చిమ రంగంలో తనిఖీ కేంద్రాల ఏర్పాటు విషయం ఉభయ పక్షాలు చర్చల ద్వారా నిర్ణయించు కోవాలని కొలంబో ప్రతిపాదనలలో స్పష్టము చేయండింది. కాగా చైనా వారి ఈ చర్య కొలంబో ప్రతిపాదనలకు విరుద్ధంగా ఉన్నది. ఈ విధంగా చైనా వారు కొలంబో ప్రతిపాదనలను ఉల్లంఘించడం జరిగింది.

ఈ ఆరు అలీన రాజ్యాల ప్రతిపాదనల పాతిపదికపై చైనా ఇండియాతో సంప్రదింపులు జరపడానికి సుముఖముగా లేదనీ పైగా తాను 1962 నవంబరు 21వ తేదీ నుంచి ప్రకటిస్తూ వచ్చిన షరతుల విషయమై పట్టు విడవడం లేదనీ స్పష్టమైంది.

ప్రశ్న:- సంప్రదింపులు ప్రారంభం కావడానికి ముందు ఇండియాలాగానే చైనా కూడా కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా యథాతథంగా అంగీకరించాలని ఇండియా ఎందుకు పట్టుపడుతున్నది?

సమాధానం:- శ్రీమతి బండారు నాయకే, శ్రీ అలిసాస్త్రీ, శ్రీ అఫోలీ అట్టా వివరించిన విధముగా కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా యథాతథముగా ఇండియా అంగీకరించింది. ఈ ప్రతిపాదనలో కొన్నింటిని మినహాయించడానికి లేదా తమ వ్యాఖ్యానాలు మార్చుకుంటూ పోవడానికీ ఇది అసలు ప్రతిపాదనను మార్చడముతో సమానం కనుక చైనాకు ఏ విధమైన అవకాశంలేదు.

కొలంబో ప్రతిపాదనలను మార్చడానికి ఇండియా అంగీకరించదు. ప్రతిపాదనలలో 3వప్రతిపాదనకు,2వ ప్రతిపాదనలోనిభాగానికి చైనావారి వ్యాఖ్యానంఇండియాకు చైనా అందజేయబడినవివరణకు భిన్నముగాఉన్నది. తమ సొంత వ్యాఖ్యానాలద్వారా లడకులో 1959 నవంబరు 7వ తేదీ నాటి సరిహద్దురేఖకు సంబంధించిన తమ వాదాన్ని ఇండియా పైరుద్దాలనీ ఆరేఖ ఇండియా దాటి రాకుండా చెయ్యడం ద్వారా తాము భారతదేశముపై జరిపిన ఇటీవలి దురాక్రమణ మూలముగా సంపాదించిన ప్రాంతాలను శాశ్వతముగా కాజెయ్యాలనీ చైనా ప్రయత్నము.

సైనిక చర్యలద్వారా ఇరుపక్షాలు కూడా ప్రాంతము సంపాదించరాదని కొలంబో రాజ్యాలవాదం. బాండుంగ్ సిద్ధాంతములోకూడా ఈ విషయము పేర్కొనబడింది. కనుక యీ రెండింటికీకూడా చైనా చేస్తున్న ప్రయత్నము కేవలము విరుద్ధము.

——....

వివిధ రాష్ట్రాలలో సిబ్బంది పరిస్థితి

అప్పుడప్పుడు సమీక్ష జరగాలని కేంద్ర హోంశాఖ సూచన

న్యూఢిల్లీ, జులై 28

తమ రాష్ట్రాలలో సిబ్బంది పరిస్థితిపై అప్పుడప్పుడు సమీక్ష జరగాలనీ, ప్రస్తుతము, మున్ముందు తమకు ఎంత మంది ఆఫీసర్లు అవసరమవుతారో ఒక క్రమపద్ధతిలో మదింపు జరగాలనీ దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులు, జిల్లా పరిపాలన" వ్యవహారాలపై శ్రీ వి. టి. కృష్ణమాచారి అందచేసినని వేదికలోనిసిఫార్సులలోఇదిఒకటి

రాష్ట్రాలు పోటీ పరీక్షలు నిర్వహించి తద్వారా 1వ తరగతి, 2వ తరగతి సర్వీసులలోకి అభ్యర్థులను ఎకాయెకిగా చేర్చుకొనేందుకు ఒక క్రమపద్ధతి ఉండాలనికూడా సూచించబడింది.

శ్రీ వి. టి. కృష్ణమాచారి తమ నివేదికలో దేశములో మొత్తం పౌర పరిపాలనా రంగములో కేవలము కేంద్ర సర్వీసులేకాక రాష్ట్ర సివిల్, పోలీసు సర్వీసులుకూడా ప్రముఖపాత్ర వహించాయనీ, నిర్ణయించబడినకోటా ప్రకారము ఈ సర్వీసులనుంచి కొంత మందిని ఐ. ఏ. ఎస్., ఐ. పి. ఎస్. లలోకి తీసుకోవడము జరుగుతున్నదనీ, చాలా రాష్ట్ర సర్వీసులలో 1వ తరగతి రాష్ట్ర సివిల్ సర్వీసులలోకి ఎకాయెకి అభ్యర్థుల రిక్రూట్ మెంటు నిమిత్తము జరిగిన కేటాయింపు సంతృప్తికరముగా లేదనీ తెలియ చేశారు.

1వ తరగతి, 2వ తరగతుల సర్వీసులకు చెందిన తమ ఆఫీసర్ల శిక్షణ నిమిత్తము ఆయా ప్రభుత్వాలు శిక్షణ సంస్థలు ఏర్పాటు చేసుకోవాలని శ్రీ వి. టి. కృష్ణమాచారి చేసిన మరో సూచనను పరిశీలించవలసిందిగా దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

రాష్ట్ర సివిల్ సర్వీసులకు చెందిన ఆఫీసర్ల కొరకు ఇప్పటికే ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మైసూరు రాష్ట్రాలలో శిక్షణ సంస్థలు నెలకొల్పబడినాయి.

బర్మావిమానం కూలి 21మంది మృతి

రంగూన్, జులై 28

బర్మా యూనియన్ ఏర్ వేస్‌కు చెందిన ఒక డకోటా విమానం ప్రమాదానికి గురై అందులోఉన్న 15గురు ప్రయాణీకులు, ఆర్గురు వైమానికులు- మొత్తము 21 మందీ- మరణించారు.

ఈ విమానం గత జూన్ 10 నుండి కనిపించలేదు. దీనకోసం ఎంతగానో ప్రయత్నించారు. ఈ విమానం ఉత్తర బర్మాప్రాంతంలో తీవ్రమైన వాతావరణ పరిస్థితులమధ్య ప్రయాణం చేస్తుండగా అదృశ్యమైంది.

చివరకు బర్మాఅధికారుల బృందం, చైనా అధికారుల సహాయంతో చెతుకగా విమానం చైనా-బర్మాసరిహద్దుల్లోని యున్నాన్ రాష్ట్రములోగల కావులీకుంగ్ పర్వతాలలో కూలిపోయినట్లు కనుగొనబడింది. విమానాన్ని, మృతుల శరీరాల్ని జులై 17వ తేదీన కనుగొన్నారు.

——....

ఆంధ్రప్రదేశ్ చక్కెర డీలర్ల లైసెన్సింగ్ ఉత్తర్వు సవరణ

హైద్రాబాద్ జులై 28

1968 జనవరి 18 వ తేదీన ప్రచురించబడిన 1968 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ చక్కెర డీలర్ల లైసెన్సింగ్ ఉత్తర్వుకు ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ దిగువ సవరణలు చేశారు:

ఈ ఉత్తర్వు (1) రెండవక్లాజులోని (ii) సబ్ క్లాజుకు బదులుగా దిగువ క్లాజు చేర్చబడుతుంది.

"చక్కెర" అనగా బహిరంగబట్టీల ద్వారా ఉత్పత్తి చేయబడే 90 శాతానికి పైగా చక్కెరతో కూడిన ఖండసారి చక్కెర. మరియు యేదయినా పద్ధతిలో తయారు చేయబడే బెల్లంతో సహా ఏదయినా చక్కెర రకం అని అర్థం.

(ii) 3 వ క్లాజులో (2) వ సబ్ క్లాజు తరువాత దిగువ సబ్ క్లాజు చేర్చబడుతుంది:

" (2) ఎ (i) ఖండసారి చక్కెర లేక బెల్లం లేదా (ii) ఖండసారిచక్కెర లేక బెల్లం మినహా చక్కెర కు ప్రత్యేక లైసెన్సు అవసరం. అయితే ఈ ఉత్తర్వు క్రింద చక్కెర వ్యాపారం చేయడానికి లైసెన్స్ పొందిన డీలరు, ఇదివరకే అతనికి జారీ చేయబడిన లైసెన్సు గడువు ముగిసేవరకు ఖండసారి చక్కెర లేక బెల్లంకొరకువిడిగా లైసెన్స్ పొందనవసరం లేదు.

(iii) 5 వ క్లాజు (i) వ సబ్ క్లాజులోని "1968" అనే అంకెలు తొలిగించబడి, ఒక సంవత్సరం" అనే మాటలకు బదులు 'ఒక సంవత్సరానికిమించకుండా" అనేమాటలు చేర్చబడతాయి

(4) 3 వ పేరా (iii) వ సబ్ పేరాలోని "బి" ఫారంలోగల షెడ్యూలులో "ఖండసారి చక్కెర" అనేమాటల తరువాత "మరియు బెల్లం అనే మాటలు చేర్చబడతాయి.

——

క్రమశిక్షణ, ఐక్యత అత్యంత అవసరం

శ్రీ గోపాలరెడ్డి ఉద్బోధ

పూనా, జులై 28

రేడియో సమాచారశాఖ మంత్రి డా॥ బెజవాడ గోపాలరెడ్డి ఇటీవల పూనాలో పూనా ఆంధ్ర సంఘము సమావేశములో ప్రసంగిస్తూ జాతీయ సమైక్యతను పెంపొందింప చెయ్యడానికి ప్రజలలో క్రమశిక్షణ, ఐకమత్యం ప్రస్తుత అత్యవర పరిస్థితి దృష్ట్యా అత్యంత ఆవశ్యకమని ఉద్బోధించారు.

పూనాలోని ఆంధ్రులు స్వచ్ఛందముగా మరాఠీ భాష నేర్చుకొని స్థానిక ప్రజలలో కలిసి పోవాలనీ అదే విధముగా ఇతర ప్రాంతాలలో ఉన్న మహారాష్ట్రులు ఆ ప్రాంతీయ భాష నేర్చుకోవాలనీ జాతీయ సమైక్యతా సాధనకు ఇది ఒక మార్గమనీ డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి వివరించారు. ఈ సందర్భముగా ఆయన స్వయముగా ఒక బహుమతి ప్రకటించారు.

మరాఠీలో ప్రావీణ్యము సంపాదించిన ఆంధ్రుడైన ఒక కళాశాల విద్యార్థికి వంద రూపాయలు నగదు బహుమతి ఇస్తారు. వచ్చేమూడు సంవత్సరాల వరకు ఇలా బహుమతులు ఇవ్వడము జరుగుతుంది.

డాక్టరు గోపాలరెడ్డి తమ ప్రసంగములో చైనావారి దురాక్రమణను గురించి ప్రస్తావిస్తూ మనము వర్గాలు, కులాల విషయము పూర్తిగా మర్చిపోయి ఎంతో కష్టపడి సాధించిన స్వాతంత్ర్యాన్ని ఏ విధముగా చైనా ఎంతటి వ్యయ ప్రయాసలకు ఓర్చి అయినాసరే పరిరక్షించుకోడానికి మొత్తము భారత జాతి దృఢ సంకల్పముతో సమైక్యము కావాలనీ, దేశములో ప్రతి ఒక్కరూ దేశ స్వాతంత్ర్యానికి పర్వడిన ప్రమాదాన్ని గుర్తించి, సవాలును ఎదుర్కోడానికి సన్నద్ధులు కావాలనీ కోరారు.

ఆరేళ్లలో 14 కోట్ల విలువగల దొంగ బంగారం పట్టుబడి

దొంగరవాణా వస్తువులమీద రహస్య భీమా కంపెనీలు కూడా ఉన్నాయట

న్యూఢిల్లీ, జులై 28

1963 జూన్ మాసాంతం వరకు గడచిన 6 నెలలలో దొంగ వ్యాపారసరుకుల్ని పట్టుకొన్నందున కస్టమ్స్ శాఖపై వెచ్చించిన మొత్తానికి-అంటే 2 కోట్ల 33 లక్షలు- ఈ సరకుల విలువకు సరిపోయినట్లు తెలుపబడుతున్నది 1956 నుండి 1962 వరకు ఆరు సంవత్సరాలలో కస్టమ్స్ శాఖ ఒక్క బంగారమే -14 కోట్ల రూపాయల విలువ గలది- పట్టుకున్నదట.

ఇక పట్టుబడకుండా దొంగవ్యాపారపు మార్కెట్‌లోకి వెళ్ళిపోయిన బంగారం, ఇతర వస్తువులు ఏమాత్రం విలువ ఉంటాయో ఎవరూ ఊహించజాలరని కూడా కస్టమ్స్ అధికారి ఒకరు చెప్పారు.

భారతదేశంలోకి ఏటా 30 కోట్ల విలువగల బంగారం, ఇతర వస్తువులు దొంగరవాణా జరుగుతుటాయని ఒక బొంబాయి అర్థికవేత్త అంచనావేశారు ఈ సంవత్సరం కస్టమ్స్‌శాఖపై నాల్గు కోట్ల 18 లక్షల ఖర్చు ఉంటుందట కూడా.

దొంగరవాణా వ్యాపారం ఒకపెద్ద అంతర్జాతీయ వ్యవస్థగా ఉందనీ, రకరకాల అధునాతన శకటాలను, నౌకలను ఈ వ్యాపార బృందాల వారు వాడుతుటారనీ ముఖ్యంగా బంగారము, వజ్రవైఢూర్యాలు, ఆభరణాలు మున్నగువాటి దొంగ రవాణాకు అందమయిన పడుచుల్ని కూడా వినియోగిస్తుటారనీ కస్టమ్స్ అధికారులు వెల్లడించారు. క్రిందటేడు ఇలా దొంగ రవాణా వ్యాపారానికి తోడ్పడుతున్న వంద మంది విదేశీయుల్ని భారత కస్టమ్స్ అధికారులు అరెస్టు చేశారట. ఇక ఈ వ్యాపారములో ఉంటూ అరెస్టయిన భారతీయుల సంఖ్య కొన్ని వందలవరకూ ఉన్నదట.

ముఖ్యంగా ఈ దొంగ రవాణా వ్యాపారానికి సరుకుల చేరవేత నౌకల్లోను, విమానాల్లోనూ సాగుతుంది. 1962లో 16 లక్షల విలువగల బంగారాన్ని చేరవేస్తున్న 13మందిని పట్టుకోగా అందులో 11మంది పడుచులే ఉన్నారట.

భారతదేశానికి ఎక్కువగా [illegible] హాంగ్‌కాంగ్, పర్షియన్ జలసంధి, కువైత్, బహరీన్ జెనీవా, బాంగ్‌కాంగ్, సింగపూర్‌లనుండి దొంగ వ్యాపారపు సరుకులు రవాణా అవుతుంటాయని తెలుస్తున్నది. ఈ దొంగ రవాణాలో వస్తువులు ఒక వేళ పట్టుబడినప్పటికీ నష్టంలేకుండా రహస్య భీమాసంస్థలు కూడా పనిచేస్తున్నట్లు కస్టమ్స్ అధికారులు వెల్లడిస్తున్నారు. ఈ ఇన్సూరెన్స్ సిండికేటు బీరుటులో పనిచేస్తున్నట్లు కూడా తెలిసిందట. దొంగ రవాణాకువచ్చిన వస్తువుల విలువపై నాల్గు శాతం కమీషన్‌ను ఈ సిండికేట్ వసూలు చేస్తుందని కూడా తెలుస్తున్నది.

హాంగ్‌కాంగులో పనిచేస్తున్న ఇటువంటి దొంగరవాణా వ్యాపారపు సంస్థను భారతీయాధికారులు కనుగొని ఆ సంస్థ పంపిన 25 లక్షల విలువగల బంగారాన్ని బొంబాయిలో స్వాధీనపరుచు కున్నారు. నౌకల ద్వారా అయితే బొంబాయి, కలకత్తా, మద్రాసు, నాగాపట్నం రేవులకు; విమానాలద్వారా అయితే ఢిల్లీ; బొంబాయి, కలకత్తాలకు; సాధారణ భూమార్గాలద్వారా అయితే పాకిస్తాన్ నుండి ఈ దొంగరవాణా వస్తువులు భారతదేశం చేరుతుంటాయని కస్టమ్స్ శాఖ వారివల్ల తెలుస్తున్నది.

గత 6 న్నర సంవత్సరాల్లోనూ దేశమంతటా పట్టుకున్న దొంగబంగారము కోట్లాది రూపాయలుంటుందనీ విలాస వస్తువుల విలువ 6 కోట్లు ఉంటుందనీ తెలుస్తున్నది. కస్టమ్స్ అధికారులురహస్యముగా రవాణాఅయ్యే బంగారం ఇతర వస్తువులను కనుగొనడానికి అనేక శాస్త్రీయ పరికరాలను యంత్రాలనుకూడా విదేశాలనుండి తెప్పించి వాడుతున్నారు.

——

శ్రీ గుప్తరాజీనామాచేసి మళ్లీ పోటీ చేయాలి

యు. పి. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జైన్ సూచన

డెహ్రాడూన్, జులై 28

యు.పి. ముఖ్యమంత్రి శ్రీ చంద్రభాను గుప్త ఆగస్టు 7 న శాసన సభా కాంగ్రెసుపార్టీ సమావేశం జరిపి తన పట్ల విశ్వాసం ఉన్నదీ లేనిదీ తేల్చుకోదలిచినందుకు యు.పి. కాంగ్రెసు